File Copy
Dept. of Information and Public Relations, A.P.
Telephone 4343

ANDHRA JYOTI, Vijayawada Regd No H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 9 : సంచిక 101 | విజయవాడ, అక్టోబరు 12, 1968 శనివారం | 6 పేజీలు : 12 పైసలు

చందా రేట్లు

	పోస్టేజీ లేకుండా	పోస్టు ద్వారా
	రూ. పై	రూ. పై
ఒక సంవత్సరానికి	8 75	8-00
మూడు నెలలకు	21-25	15-00
ఆరు నెలలకు	22-50	30-00
పదేళ్ళకు	45-00	60-00

చెల్లింపులకు మనీఆర్డర్

ఆంధ్రజ్యోతి, బాక్సు నెం 324 విజయవాడ-2



కేంద్ర హోంమంత్రి చావన్ చే బీహారు వరద ప్రాంతాల పరిశీలన

మొత్తం 17 వేల గ్రామాలలో 19 లక్షల మంది ప్రజలకు విశేషనష్టం కలిగినట్టు గవర్నర్ ప్రతినిధి అంచనా



కృష్ణా పుష్కరాల సందర్భంలో విజయవాడ కృష్ణా బ్యారేజివద్ద ఏర్పాటు చేయబడిన స్నానాల ఘట్టం

"వరదకు లోనైన మూడు జిల్లాలలో ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు"

చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ సేన్‌వర్మకు పశ్చిమ బెంగాల్ గవర్నర్ ధర్మవీర స్పష్టీకరణ

కలకత్తా, అక్టోబర్ 11 —

పశ్చిమ బెంగాల్‌లో వరదలకు గురియైన డార్జిలింగ్, జల్పాయిగురి, కూచ్ బీహార్ జిల్లాలలో నవంబర్‌లో ఎన్నికలు జరపడం అసాధ్యమని రాష్ట్ర గవర్నర్ శ్రీ ధర్మవీర నేడు చీఫ్ ఎలెక్షన్ కమిషనరుకు స్పష్టం చేశారు.

గవర్నర్ వరదప్రాంతాలలో పర్యటించి ఇక్కడకు తిరిగి వచ్చిన వెంటనే ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సేన్‌వర్మతో రహస్య సంభాషణలు జరిపారు

ఆ తర్వాత సేన్‌వర్మ పత్రికలవారితో మాట్లాడుతూ ఎన్నికల దినపూర్, మాల్టా జిల్లాలలోని కొన్ని ప్రాంతాలుకూడా వరదల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నవని శ్రీ ధర్మవీర తనకు చెప్పినట్లు వెల్లడించారు.

డార్జిలింగ్‌లో మృతుల సంఖ్య 640 కి పెరుగుదల

డార్జిలింగ్, అక్టోబర్ 11— ఇటీవల వరదలవల్ల, కొండచరియలు కూలడంవల్ల డార్జిలింగ్ ప్రాంతంలో మరణించిన వారి సంఖ్య 640 కి పెరిగినట్టు అధికార వార్తల వల్ల తెలుస్తున్నది.

దాదాపు మూడు వేల ఎకరాల తేయాకు తోటలు వరదలలో కొట్టుకొనిపోయినవి. ఇది తేయాకు ఎగుమతికు తీవ్ర నష్టమని అనుకుంటున్నారు.

కార్మికుల గృహాలు, ఆస్పత్రులు, కొన్ని ఫ్యాక్టరీలు వరదలవల్ల కూలిపోయినవి.

జల్పాయిగురిలో నాలుగువేల ఇళ్ళు ధ్వంసం

ఒక్క జల్పాయిగురి పట్టణంలో నాలుగు వేల ఇళ్ళకు నష్టం వాటిలినది. భవనాలు క్రింది అంతస్థులో వున్న వస్తువులన్నీ వరద నీటిలో కొట్టుకొనిపోయినవి. సర్దారీ ఆస్పత్రి క్రింది అంతస్థులో వున్న తొమ్మిది మంది రోగులు తాడు ఇప్పటికీ తెలియరాలేదు.

జల్పాయిగురిలో పరిస్థితి ఇప్పటికీ అధ్వాన్నంగానే వున్నదని రాష్ట్ర గవర్నరు శ్రీ ధర్మవీర పేర్కొన్నారు. మిగతా వరద ప్రాంతంలో పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతున్నదని కూడా ఆయన చెప్పారు.

వరద ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలనిర్వహణకు కేంద్రంనుంచి ఏ మేరకు సహాయం కావాలో ఇంకా అంచనా వేయలేదని, అయితే పెద్దమొత్తంలోనే అవసరం కావచ్చునని శ్రీ ధర్మవీర అన్నారు

సహాయ కార్యక్రమాలు

జల్పాయిగురి తదితర వరద ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలను సైనిక అధికారులు, స్వచ్ఛంద సంస్థలు నిర్విరామంగా కొనసాగిస్తున్నాయి.

ఉత్తర బెంగాల్‌లో వరదలకు గురియైన ప్రాంతాల ప్రజలవద్ద పశ్చిమ జర్మనీ ప్రెసిడెంట్ హెన్రిచ్ ల్యూబ్కె తమ సానుభూతి వ్యక్తంచేస్తూ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్‌కు ఒక టెలిగ్రాం పంపారు.

భారత రాష్ట్రపతి నేపాల్ పర్యటన నేడే ప్రారంభం

ఖట్మండూ, అక్టోబర్ 11— రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్ రేపు ఇక్కడకు వచ్చినప్పుడు ఆయనకు ఘన స్వాగతమివ్వడానికి సన్నాహాలు చేస్తున్నారు. భారత రాష్ట్రపతి నేపాల్‌లో అయిదు రోజులు పర్యటిస్తారు.

డాక్టర్ జాకీర్ హుస్సేన్ నేపాల్ పర్యటన రెండు దేశాల మధ్య మైత్రిని మరింత పటిష్ఠం చేసుకొనడానికి మరొక దర్శనగా నేపాల్ వార్తా పత్రికలు ప్రకటిస్తున్నవి.

ప్రయాణోన్ముఖులైవున్న అపోలో—7 రోదసీ యాత్రికులు

కేప్ కెనెడీ, అక్టోబర్ 11— ముగ్గురు అమెరికన్ అపోలో—7 రోదసీ యాత్రికులు నేడు ప్రయాణోన్ముఖులై వున్నారు. వారు ప్రపంచపు భారీ అంతరిక్ష నౌకలో అయిదురోజుల్లో భూకక్ష్యలో ప్రవేశించి పదకొండు రోజులపాటు యాత్ర జరపనున్నారు.

ఈముగ్గురిలో నౌకాదళాధికారి వాల్టర్ షిరా ప్రధాన చోదకుడుగా వుంటారు. వైమానిక దళాధికారి మేజర్ ఎయిన్‌కెలె. పౌర రోదసీయాత్రికుడు వాల్టర్ కనింగ్హామ్ సహాయ చోదకులుగా వుంటారు.

ఈ ముగ్గురు రోదసీ యాత్రికులు ఉత్సాహవంతులై, విశ్వాసయుతులై రోదసీ కుహరంలో ప్రవేశించడానికి సర్వసన్నద్ధులై వున్నారు.

అపోలో—7 ప్రయోగం అఖండ విజయాన్ని పొందితే, అపోలో—8 రోదసీ నౌక మానవ చోదితమై చంద్రమండలం కక్ష్యలో ప్రవేశించడానికి సాధ్యం కాగలదని విశ్వసిస్తున్నారు. చంద్రమండలంమీద మానవుని దింపడానికి ఆ ప్రయోగం పెద్ద ముందడుగు కాగలదు.

అమెరికా రోదసీ నౌక ప్రయోగం వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబర్ 11— వివరీతంగా వలి వీస్తుండడం మూలంగా నేటి రాత్రికి ప్రయోగింతవలసిన అమెరికన్ రోదసీ నౌక అపోలో—7 రేపటికి వాయిదా పడవచ్చునని ఫ్లారిడాలోని కేప్ కెనెడీ అధికారులు తెలియజేసినట్టు పి టి సాయంత్రం వి.వి.ఎ. ప్రసారం చేసింది.

కష్టాలకు లోనైన సిక్కిం, భూటాన్ ప్రజలకు పూర్తి సహాయంపై ప్రధాని గాంధి వాగ్దానం

పాట్నా, అక్టోబర్ 11—

బీహార్‌లోని 17 వందల గ్రామాలలోని దాదాపు 19 లక్షల మంది ప్రజలకు ఇటీవల వచ్చిన అకాలపు వరదలవల్ల విశేష నష్టం కలిగినట్టు నిన్న ఇక్కడ పార్లమెంటరీ సంప్రతింపుల కమిటీ సమావేశంలో రాష్ట్ర గవర్నర్ సలహాదారు శ్రీ ఎం. ఎస్ రావు తెలియజేశారు

పూర్ణియా, సహర్సా, మాంఘిర్, దర్భంగా జిల్లాలు వరద దెబ్బ తిన్నవని ఆయన చెప్పారు.

ఇప్పటికి అందిన సమాచారం ప్రకారం 50,000 గృహాలు కూలిపోయినట్టు మూడు నుంచి నాలుగు లక్షలకు పైగా ఎకరాలలో పైరులు నష్టమైనట్టు శ్రీ రావు తెలియజేశారు.

పూర్ణియా జిల్లా ఇతర ప్రాంతాలకంటె ఎక్కువగా వరద దెబ్బకు లోనైనదని. ఆ జిల్లాలోని 982 గ్రామాలలో దాదాపు 12.60 లక్షల జనాభాకు విపరీతమైన నష్టాలు కలిగాయని శ్రీ రావు ఒక నోట్‌లో ప్రకటించారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ చావన్ పరిశీలన

పాట్నా, అక్టోబర్ 11 — కేంద్ర ప్రభుత్వం హోం మంత్రి శ్రీ వై. బి. చావన్ నేడిక్కడి నుంచి విమానంలో బయలుదేరి వెళ్ళి ఉత్తర బీహార్‌లో వరద దెబ్బ తిన్న ప్రాంతాలను మూడు గంటలపాటు పరిశీలించారు.

ఆయన పూర్ణియా, సహర్సా, దర్భంగా జిల్లాలలోను, మాంఘిర్ జిల్లాలో ఖగారియా సబ్-డివిజన్‌లోను వరదలవల్ల కలిగిన నష్టాలను విమానం నుంచి పరిశీలించారు.

బీహార్ గవర్నర్ శ్రీ వి క్యా నంద కనుంగో, కేంద్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ ఎల్. పి. సింగ్, ప్రొఫెసర్ ఎన్. జి రంగా, శ్రీ ఎం. ఎస్. రావు, శ్రీ డి. పి. అనంద్, బీహార్ గవర్నర్ సలహాదారులు, పరిశీలకుడు ప్రొజెక్టుల ప్రధాన నిర్వాహకుడు శ్రీ ఎస్. ఎ. ఎస్. అబ్బాస్, కోసి ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు శ్రీ ఆర్ దత్తా కూడా అదే విమానంలో శ్రీ చావన్ వెంట వెళ్ళి, వరద ప్రాంతాలను తిలకించారు.

భూటాన్, సిక్కింలలో వరదల నష్టాలు : ప్రధాని సానుభూతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 11— భూటాన్, సిక్కింలలో వరదలవల్ల, కొండచరియల ఏతనాలవల్ల విశేషమైన ఆస్తి, ప్రాణ నష్టం కలిగినందుకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు.

ఆమె భూటాన్ రాజుకు, సిక్కిం చోగ్యాల్‌కు సానుభూతి సందేశాలు పంపారు.

ప్రస్తుత కష్ట దశలో భూటాన్, సిక్కింలకు ఇండియా నుంచి పూర్తి సహాయం లభించగలదని ప్రధాని హామీ ఇచ్చారు.

కోసి వరదల తగ్గుముఖం

పాట్నా, అక్టోబర్ 11— కోసినది వరదలు తగ్గుముఖం పట్టినట్టు నిన్న మధ్యాహ్నం ఇక్కడికి అధికారిక వార్తా చేరిన వార్తలు తెల్పుతున్నాయి.

సహర్సా జిల్లాలోని నిర్మలింకిషాన్పూరు, సుపాల్, నౌహట్టా బ్లాకులలను, మాంఘీర్ జిల్లాలోని ఖగారియా సబ్‌డివిజన్‌కు చెందిన బెల్దౌర్ బ్లాకులలను వరదతీత మొదలైంది.

అస్సాంలో అపార నష్టం

షిల్లాంగ్, అక్టోబర్ 11 — ఉత్తర బెంగాల్ సరిహద్దులో అస్సాంకు చెందిన గోల్పారా జిల్లా పశ్చిమ భాగంలో ఇటీవల మున్నెన్నడు కనివిని ఎరుగని వరదలు సంభవించినట్టు నిన్న ఇక్కడికి అధికార వర్గాలద్వారా అందిన ప్రాథమిక సమాచారం తెల్పుతున్నది.

ఈ జిల్లా డిప్యూటీ కమిషనర్ మొన్న హెలికాప్టర్‌లో బయలుదేరి వెళ్ళి, వరద దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు

వందలాదిఇళ్ళు కొట్టుకొనిపోగా వేలాది ప్రజలు నిరాశ్రయులైనారని, వారిలో పెక్కుమంది రోడ్డు ప్రక్కన తలదాచుకుంటున్నారని, వరద ప్రాంతాలలో ఇప్పటికి రహదారులు దాగువడలేదని ఆయన తెలియజేశారు.

ఇప్పటికి జనసమ్మర్దమైన పెక్కు ప్రాంతాలు జలమయమై వున్నట్టు ఆయన చెప్పారు.

ప్రాణ నష్టం ఎంత కలిగినదో ఇప్పుడే చెప్పడం సాధ్యంకాదని పేర్కొంటూ, 80 మంది మరణించినట్టు వచ్చిన తొలి వార్తలను ఆయన ధ్రువపరచారు.

వరదలలో కొట్టుకొనిపోయినవారి సంఖ్య ఇంకా హెచ్చుగా వుండవచ్చునని ఆయన తెలిపారు.

ఢిల్లీలో నల్గురు కేంద్ర ప్రభుత్వోద్యోగుల నాయకుల నిరాహార దీక్ష

న్యూఢిల్లీ, అక్టోబర్ 11—

నల్గురు కేంద్ర ప్రభుత్వోద్యోగుల యూనియన్ నాయకులు తమ కోర్కెలను సాధించుకొనడానికి నేడు కాల నిర్ణయం లేకుండా నిరాహార దీక్ష ప్రారంభించారు.

కేంద్రోద్యోగుల వాంఛితావిని : సెప్టెంబర్ 19 వ తేదీన జరిగిన ఉద్యోగుల సామూహికమైన సమ్మె సందర్భంలో సంభవించిన పోలీసు కాల్పుల సంఘటన లన్నింటి గురించి న్యాయవిచారణ జరపాలి; ప్రేడ్ యూనియన్‌ల పరిగణనను పునరుద్ధరించాలి; ఉద్యోగులపై కోర్టులలో మోపిన కేసులను ఉపసంహరించుకొనాలి; సమ్మె కారణంగా బర్తరఫ్ అయిన తాత్కాలికోద్యోగులను పునరుద్ధరించాలి ; తాత్కాలికోద్యోగులకు జారీచేసిన బర్తరఫ్ నోటీసులను, కాళ్ళతో ద్యోగులకు ఎంపిన సస్పెన్షన్ నోటీసులను ఉపసంహరించుకొనాలి.

నిరాహారదీక్ష ప్రారంభించిన ఉద్యోగుల ప్రతినిధులు వీరు: కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ మధు సూదన్. అఖిల భారత రక్షణోద్యోగుల సమాఖ్య సంయుక్త కార్యదర్శి శ్రీ. కె.టి. శ్రీ వాస్తవ, తంతి, తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య ప్రతినిధి శ్రీ వి. పి. గుప్తా అఖిల భారత రైల్వే కార్మికుల సమాఖ్య కోశాధికారి శ్రీ కె.పి. చౌబె.

కేంద్ర ప్రభుత్వోద్యోగుల యూనియన్‌ల సంయుక్త కార్యాచరణ మండలి నిన్న ఇక్కడ సమావేశమై తీసికొన్న నిర్ణయాన్ని అనుసరించి వారు నిరాహారదీక్షకు ఉద్యమించారు.

కృషిభవన్‌కు ఆనుకొనివున్న బోటు క్లబ్ సమీపాన ఉదయం 9-30 గంటలకు ప్రభుత్వంనుంచి న్యాయాన్ని పొందేవరకు పోరాటాన్ని జరపాలన్న ఉద్యోగుల కృత నిశ్చయాన్ని పునరుద్ఘాటించే వినాదాల మధ్య నిరాహారదీక్ష ప్రారంభమైంది. నిరశనవ్రతం పూనిన ఉద్యోగ ప్రతినిధులకు పూలదండలు వేశారు.

సంయుక్త కార్యాచరణమండలి అధ్యక్షుడు, పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఎస్. ఎం. జోషీ ఈ సందర్భంలో మాట్లాడుతూ అక్టోబర్ 16వ తేదీన మామూలుగా పనులకు హాజరై, సానుభూతి పూర్వకమైన నిరాహారదీక్ష జరపవలసిందిగా దేశంలోని కేంద్ర ప్రభుత్వోద్యోగులందరికి విజ్ఞప్తి చేశారు,

ఉద్యోగుల వాంఛితాలు న్యాయమైనవని పేర్కొంటూ, ప్రభుత్వం పెక్కుసార్లు అడినమాటను తప్పి, ఉద్యోగులకు సమ్మె తప్ప మార్గాంతరంలేని పరిస్థితిని సృష్టించిందని శ్రీ జోషీ ఆరోపించారు,

ఉద్యోగులు సమైక్యంగా పోరాటాన్ని కొనసాగిస్తే వారు అంతిమంగా తమ కోర్కెలను సాధించుకొనగలరని ఆయన ఉద్బోధించారు.

ఈ పథకు హాజరైనవారిలో పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ, శ్రీ పీటర్ ఆల్వారెజ్. శ్రీ ప్రియగుప్తా (మాజీ ఎం. పి. లు), తంతి, తపాలా ఉద్యోగుల జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పి. జ్ఞానయ్య వున్నారు.

మద్రాస్‌లో నిరశన దీక్ష

మద్రాసు, అక్టోబర్ 11— పెరంబూరులోని రైలు పెట్టెల ఫ్యాక్టరీ, ఉత్తర మద్రాసులోని జనరల్ పోస్టాఫీసు, టెలిఫోన్ హౌస్‌లముందు నేడు కేంద్రప్రభుత్వోద్యోగుల జట్లు నిరాహారదీక్షను ప్రారంభించాయి.

బర్తరఫ్ నోటీసులను రద్దు చేయాలని, ఉద్యోగుల యూనియన్‌ల పరిగణనను పునరుద్ధరించాలని వారుకోరుతున్నారు.

ఒక్కొక్క జట్టులో అర్గురు ఉద్యోగులు వున్నారు.

లోకంతీరు

"ఏవిటయ్యోవ్, చెయ్యి అంతలావు వాచింది?"

"ఆయ నెవరో డాక్టరు— నేను పోలీసునయ్యా అని చెబుతుంటే వినిపించుకోకుండా సూదిమందు ఎక్కించేశాడు."

భోపాల్‌లో ఉద్యోగుల నిరసన సభ

భోపాల్, అక్టోబర్ 11— కేంద్ర ప్రభుత్వోద్యోగులు నిన్న ఇక్కడ ప్రదర్శన జరిపి, బహిరంగ సభను నిర్వహించి, సెప్టెంబర్ 19 వ తేదీన సమ్మెలో పాల్గొన్నవారిపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న కక్షపూర్వకమైన వైఖరిని తీవ్రంగా నిరసించారు.

కాశ్మీర్ సమస్య

షేక్ అబ్దుల్లా కొత్త పథకం

స్వాతంత్ర్య ప్రతిపత్తితో పాటు సమితిద్వారా హామీలు అవసరమట

శ్రీనగర్, అక్టోబర్ 11—

"కాశ్మీర్‌కు స్వాతంత్ర్యంతోబాటు, రక్షణ విషయంలో ఐక్యరాజ్య సమితి హామీ వుండాలి"నే సూచనతో సహా అనేక సూచనలను షేక్ అబ్దుల్లా నేడు "ప్రజాసదస్సు"లో పరిశీలనకై సూచించారు.

సదస్సులో నేడు వసంగిస్తూ ఆయన పై సూచనలు చేశారు. అయిదు రోజులపాటు జరిగే యీ సదస్సుకు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విన్న ప్రారంభోత్సవం చేసిన విషయం పాఠకులకు విదితమే. అమెరికా పత్రిక "ఫారిన్ ఎఫైర్స్ జర్నల్"కు లిగడ వ్రాసిన వ్యాసంలో యీ సూచనలు చేయబడ్డాయి. ఆ సూచనలు యిప్పటికి ప్రస్తుత పరిస్థితులలో ఏవికి వస్తాయని ఆయన భావిస్తున్నట్లు చెప్పారు. ఇండియా, పాకిస్తాన్, జమ్మూ, కాశ్మీర్‌లకు సంబంధించిన పార్టీలు సమావేశమై ఆ సమస్య పరిష్కారానికి పూనుకోవాలనేది ఆయన సూచన.

ఆ వ్యాసాన్ని పుస్తక రూపంలో ప్రచురించి ప్రతినిధులకు ఎంచిపెట్టారు.

కాశ్మీర్ సమస్యను త్వరగా పరిష్కరించాలని అయనకోరారు. పరిష్కారం ఆలస్యం కావడం వలన కాశ్మీరు ప్రజలకు బాధకరంగా తయారైందని. ఇతో-పాక్ సంబంధాలు చెడిపోవడానికి దారితీశాయని ఆయన చెప్పారు.

ఆధిపత్య దేశాల ప్రతినిధులు సమావేశమై ఈ సమస్యను గురించి నిష్కర్షగా చర్చలు జరపాలని సూచించారు.

భారత ప్రభుత్వ నాయకులు చేసిన ప్రకటనలు, రాజ్యాంగ నిబంధనలను కొన్నింటిని కాశ్మీర్‌కు విస్తరింపజేయాలని చేసిన ప్రయత్నాల మూలంగా పరిస్థితి మరింత క్షీణించిందని ఆయన అన్నారు.

రాష్ట్ర గవర్నర్ అహ్మదాబాద్ పయనం

హైదరాబాద్, అక్టోబర్ 11— రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్‌దేశాయ్ అక్టోబర్ 13 న అహమ్మదాబాద్ వెళ్ళి, 19వ తేదీకి తిరిగి హైదరాబాద్ వస్తారు.

యావత్ భారతదేశం పొగడుచున్న పనామా



ఎంతో నాణ్యమైన సిగరెట్టు!
తృప్తికరమైన దటి సువాసన!
బంగారు రంగు వర్జినియా
పొగాకులో నిండినది
యావద్భారత ప్రియమైనదే
మీ ప్రియమైనది కాదా?

గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ.

1968 అక్టోబర్ 12 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ షష్టి
షష్టి: తె॥ 4.52 మృగశిర: రా॥ 2.04
వర్జ్యం: ఉ॥ 6.28 నుంచి 8.11 వరకు

1968 అక్టోబర్ 13 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ సప్తమి
సప్తమి పూర్తి ఆరుద్ర: తె॥ 4.52
వర్జ్యం: సా॥ 11.27 నుంచి 1.14 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

కాశ్మీర్ "ప్రజాసదస్సు"

కాశ్మీర్ ప్రజలలో తన పలుకుబడిని పెంచుకొనడానికే షేక్ అబ్దుల్లా "ప్రజాసదస్సు"ను ఏర్పాటు చేసివుంటే, ఆయన వలలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వంటి బుద్ధిశాలి సయితం పడిపోవడం శోచనీయమే

గురువారం నాడు శ్రీనగర్‌లో "ప్రజా సదస్సు" ప్రారంభమైంది. శ్రీ జయప్రకాశ్‌ను అబ్దుల్లా ఆకాశానికి ఎత్తేశారు ఆ తర్వాత శ్రీ జయప్రకాశ్ అబ్దుల్లాను కూడా ఆకాశానికి ఎత్తారు అబ్దుల్లాను విస్మరిస్తే కాశ్మీర్ సమస్యకు పరిష్కారం లేదని హెచ్చరించారు ఆ తర్వాత ప్లెబిసైట్ ఫ్రంట్ నాయకుడు మీర్జా అఫ్జల్ బేగ్ కూడా అబ్దుల్లాను జమ్మూ-కాశ్మీర్‌కు మరొక పేరుగా అభివర్ణించారు సదస్సు ముగిసేలోగా అబ్దుల్లా భజన ఇంకా చాలా జరుగుతుంది

అయితే, శ్రీ జయప్రకాశ్ ఒక మంచి సూచన చేశారు. కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగంగా వుండే ప్రతిపత్తికి అంగీకరించవలసిందిగా ఆయన సదస్సు నాయకులకు ఉద్బోధించారు

దీనికి ఆయన చెబుతున్న కారణం ఇది: 1965లో ఇండో-పాక్ యుద్ధం తర్వాత పరిస్థితి మారిపోయింది కాశ్మీర్ విలీనీకరణను తిరగదోడే ఏ పరిష్కార మార్గానికి ఇండియాలో అధికారంలో వున్న ఏ ప్రభుత్వం అంగీకరించలేని పరిస్థితి ఏర్పడింది, అందుచేత ఇండియాలో అంతర్భాగ ప్రతిపత్తికి కాశ్మీర్ ప్రజలు అంగీకరించాలి ఇదీ శ్రీ జయప్రకాశ్ అభిప్రాయ ధోరణి.

అయితే, ఈ వైఖరిలో విశేషమేమీలేదు 1965 నాటి ఇండో-పాక్ యుద్ధం తరువాత పరిస్థితి మారిందని శ్రీ జయప్రకాశ్ అంటున్నారు బహుశా ఆనాటి నుంచి ఆయన ఆలోచనా ధోరణిలో ఏదైనా మార్పు వచ్చివుండవచ్చుగాని, నిజానికి భారత ప్రభుత్వ వైఖరి మొదటి నుంచి ఒకే విధంగా వున్నది కాశ్మీర్ 21 సంవత్సరాల క్రిందటే ఇండియాలో విలీనమైంది నాటి నుంచి కాశ్మీర్ తన అంతర్భాగంగానే ఇండియా భావిస్తున్నది. దాన్ని తిరగదోడడానికి జరిగిన ప్రయత్నాలన్నిటిని అది విరోధిస్తూ వచ్చింది కాశ్మీర్ ప్రజలు కూడా స్వేచ్ఛగా నాలుగు జనరల్ ఎన్నికలలో పాల్గొనడం ద్వారా తమ అభిప్రాయాలను— ఇండియాలో విలీనీకరణను సమర్థిస్తూ—వ్యక్తం చేశారు అయినప్పుడు 1965 తర్వాత నుంచి పరిస్థితి మారిందని చెప్పడంలో అర్థంలేదు. అసలు 1965 నాటి యుద్ధం కాశ్మీర్ ప్రతిపత్తిని మార్చడానికి పాకిస్తాన్ చేసిన బలప్రయోగాన్ని ఇండియా విరోధించడం వల్లనే జరిగింది కాదా!

ఏమైనా, శ్రీ జయప్రకాశ్ ఇప్పుడు కాశ్మీర్ విలీనీకరణను అంగీకరించ వలసిందిగా అబ్దుల్లావంటి పిడివాదులకు హితబోధ చేయడం సమర్థించదగిందే గాని, ఆయన అంతటితో వూరుకొనక, విలీనీకరణ విషయాన్ని అంగీకరించిన తర్వాత కాశ్మీర్ ప్రత్యేక ప్రతిపత్తికై ఆందోళన చేయవచ్చునని అబ్దుల్లా ప్రభృతులకు సలహా ఇస్తున్నారు ఈ సలహా ఇవ్వడంలోనేమి, కాశ్మీర్ ప్రజలకు తమ భవిష్యత్తును నిర్ణయించుకునే హక్కు కలదని మరొక వంక అంగీకరించడంలోనేమి శ్రీ జయప్రకాశ్ తన వాదాన్ని తానే బలహీన పరచుకుంటున్నారు స్వయం విరుద్ధంగా మాట్లాడుతున్నారు

శ్రీ జయప్రకాశ్ దేశభక్తిని గాని, సౌజన్య సౌశీల్యాలను గాని ఎవరు కాదనలేరు. కాని, ఆయన ఇంచుమించుగా ఏ సమస్యను తీసుకున్నా ఇదే విధంగా పరస్పర విరుద్ధాభిప్రాయాలను వ్యక్తం చేయడం, తన వాదాన్ని తానే బలహీన పరచుకొనడం అలవాటు ఆయన నాయకత్వం రాణకెక్కకి పోవడానికి ఇదే కారణం. ఇండియాలో కాశ్మీర్ అంతర్భాగ ప్రతిపత్తిని అంగీకరించాలన్న తన వాదాన్ని ఆయన అబ్దుల్లా, బేగ్ వంటి పిడివాదులకు ఎంత వరకు నచ్చ చెప్పగలరో చూడాలి.

ఈ వాదాన్ని షేక్ అబ్దుల్లాకూడా అంగీకరిస్తున్నట్టు ఇటీవల వార్తలు వచ్చాయి, ఇది నిజమో కాదో, నిజమైతే తన అనుచరుల చేత ఆ వాదాన్ని ఆయన ఎంతవరకు ఒప్పించ జేయగలరో కూడా చూడవలసి వుంది.

అబ్దుల్లా మొదట కాశ్మీర్ విలీనీకరణకు తిరుగులేదని, పాకిస్తాన్‌కు ఇందులో ప్రమేయం లేదని, అదిదురాక్రమణ చేసిన దేశమని గట్టిగా అభిప్రాయపడినవారే ఆ తర్వాత ఎందుకో ఆయన మనసు మార్చుకొన్నారు పాకిస్తాన్ ప్రమేయం లేనిదే కాశ్మీర్ సమస్య పరిష్కారం కాదని, కాశ్మీర్ ప్రజలే తమ భవిష్యత్తును నిర్ణయించుకోవాలని రకరకాలుగా ఆయన వాదిస్తూ వచ్చారు ఇప్పుడు ఆయన శ్రీ జయప్రకాశ్ అభిప్రాయాన్ని మన్నించడంవల్ల గాని, లేదా తనకు తానే గ్రహించడంవల్ల గాని కాశ్మీర్ విలీనీకరణను అంగీకరిస్తే మంచిదే అంతే కాక, తన అనుచర వర్గం చేత కూడా అంగీకరింప జేయగలిగితే ఇంకా మంచిది ఇది చేతకానప్పుడు ఆయన తన మానాన తాను వూరుకోవడం శ్రేయస్కరం. ఏమైనా, కాశ్మీర్ చరిత్రను వెనుకకు మళ్ళించడం ఆయనకు గాని, ఆయన అనుయాయులకు శక్యం కాదు కాశ్మీర్ భవితవ్యం ఇండియాలో అంతర్భాగంగా తప్ప మరొక విధంగా కాదన్న విషయం ఏనాడో స్పష్టమైపోయింది.

విల్సన్, స్మిత్ చర్చలు

బ్రిటిష్ ప్రధాని విల్సన్ రొడీషియా నాటకాన్ని మరొకసారి ప్రారంభించారు. ఇయాన్ స్మిత్‌తో జిబ్రాల్టర్‌లో ఒక యుద్ధ నౌకపై సమావేశమై చర్చలు జరుపుతున్నారు.

ఈ చర్చలవల్ల ప్రయోజనం వుంటుందని ఆయన ప్రపంచాన్ని నమ్మించ గోరుతుంటే ఆయన లక్ష్యం నెరవేరదనే చెప్పాలి ఆయన ఇదివరలో ఇట్టి చర్చలు జరపకపోలేదు వాటి గతే వీటికి పడుతుంది.

రొడీషియాను స్వతంత్ర దేశంగా స్మిత్ ప్రకటించి మూడు సంవత్సరాలైంది దాని ఏకపక్ష స్వాతంత్ర్య ప్రకటనను తాను గుర్తించబోనని, అది ఇంకా తన వలస దేశమేనని బ్రిటన్ చేసిన హెచ్చరికను స్మిత్ ప్రభుత్వం ఖాతరు చేయలేదు ఆర్థికమైన ఆంక్షలుకూడా దానిపై పనిచేయలేదు దక్షిణాఫ్రికా, పోర్చుగల్‌ల సాయంతో రొడీషియా ఆర్థిక వ్యవస్థ యథావిధిగా సాగిపోతూనే వున్నది

అందుచేత బ్రిటన్ చేసే ఆర్భాటాలకు స్మిత్ ప్రభుత్వం ఏ మాత్రం జంకలేదు. చర్చలు ఇంకా ప్రారంభం కాకుండానే స్మిత్ నిర్మొగమాటంగా తన వైఖరిని ప్రకటించారు. తాను జీవించివుండగా రొడీషియాలో అధిక సంఖ్యాకులైన ఆఫ్రికన్‌ల పాలన రాబోదట

ఇంతేకాదు రొడీషియాకు శ్వేతజాతి మైనారిటీ ప్రభుత్వం రూపొందిస్తున్న కొత్త రాజ్యాంగం త్వరలో రానున్నది. అది రావడంతో రాజ్యాంగరీత్యా కూడా రొడీషియా స్వాతంత్ర్యం నిర్ధువపడిపోతుంది అందువల్ల ఈలోగానే బ్రిటన్ ఈ సమస్యను పరిష్కారం చేసుకోవడం మంచిదని స్మిత్ సలహా చెబుతున్నారు.

ఇంత విస్పష్టంగా రొడీషియా ప్రధాని వైఖరి వెల్లడి అవుతుండగా బ్రిటిష్ ప్రధాని ఈ చర్చల తతంగంవల్ల ఏమి సాధించదలచారో తెలియదు బహుశా స్మిత్ షరతులకు ఒప్పుకొనడానికే ఈ తంతును మొదలుపెట్టారేమో త్వరలోనే తేలిపోతుంది.

ఐక్యరాజ్యసమితి చేయగలిగిందికూడా ఏమీ లేనట్టే చెప్పవచ్చు దక్షిణాఫ్రికా, పోర్చుగల్, ఇజ్రాయెల్ మొదలైన దేశాలు తన ఆదేశాలను ఎన్నోసార్లు ధిక్కరిస్తే సమితి ఏమి చేయగలిగింది? అన్ని సభ్యరాజ్యాలు సహకరించనిదే అది రొడీషియాలో మాత్రం ఏమి చేయగలుగుతుంది?

తన వలస దేశాలలో పూర్వం ఏ స్వాతంత్ర్యోద్యమం తలఎత్తినా బ్రిటన్ నిర్దాక్షిణ్యంగా అణచివేస్తూ వచ్చింది రొడీషియాలో మాత్రం దాని ప్రవర్తన ఇందుకు విరుద్ధంగా వున్నది, అక్కడ బలప్రయోగానికి అది అంగీకరించలేదు తాను కఠిన చర్యలు తీసుకోదు; సమితిని గాని, మరొకరినిగాని తీసుకోనివ్వదు. రొడీషియా బాధ్యత తనది మాత్రమేనని బుకాయిస్తుంది ఈ విధంగా అది రొడీషియాలో శ్వేతజాతికి అధికారాన్ని చేజేతులా అప్పగించింది ఆఫ్రికన్ అధిక సంఖ్యాకులకు తీరని ద్రోహం చేసింది ఈ ద్రోహం ఫలితాలను తొలగించుకొనడానికి ఇక పోరాడవలసింది ఆఫ్రికన్‌లే తమ స్వాతంత్ర్యం కోసం పోరాడవలసిన బాధ్యత వారిదే.

కృష్ణానదిలో 50 లక్షల మంది స్నానాలకు ఏర్పాట్లు

నేటి నుంచి కృష్ణాపుష్కరాలు ప్రారంభమౌతున్నాయి. తక్కువ 12 రోజులలోను కృష్ణానదిలో దాదాపు 50 లక్షల మంది హిందువులు స్నానాలు చేస్తారు. పుష్కరం ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి వస్తుంది. గురుడు కన్యారాశిలో ప్రవేశించినప్పుడు ఈ పుష్కరం వస్తుంది. దేవగురువయిన బృహస్పతి ధర్మనిరతుడని, దయాళువని హిందువుల విశ్వాసం, కన్యారాశి కూడా చాలా మంచిదని నమ్మకం. ఈ రాశిలో గురుడు సంవత్సరం పాటు వుంటాడు, అయితే, ఆయన ఈరాశిలో ప్రవేశించిన మొదటి పన్నెండు రోజులు చాలా ముఖ్యమైనవి. గురుడు ఇండియాలోని ప్రధానమైన నదులలో ఒక్కొక్క సంవత్సరంపాటు వుంటాడట. అంటే ఒక్కొక్క రాశిలో ఆయన ప్రవేశించినప్పుడు ఒక్కొక్క నదిలో పుష్కరం వస్తుంది. గురుడు కన్య రాశిలో ప్రవేశించినప్పుడు ఆయన కృష్ణానదిలో వుంటాడట. ఈ మొదటి పన్నెండు రోజులలోను ప్రజలు కృష్ణా నదిలో స్నానాలుచేసి, పితృతర్పణ విడుస్తారు. అంటే తమ పితృపితామహుల ఆత్మల సంతృప్తికోసం శ్రాద్ధకర్మను నిర్వహిస్తారు.

కృష్ణానది పొడవునా ఇందుకు చాలా ప్రదేశాలను ఉపయోగిస్తారు. అంటే, వీటిలో అన్నింటికంటె ముఖ్యమైనది విజయవాడ. ఎందువల్ల నంటే, విజయవాడలో ప్రఖ్యాతమైన కనకదుర్గ దేవాలయం వుంది.

ప్రజా సౌకర్యాలు

ఈ పుష్కరాలకు వచ్చే ప్రజల కోసం విజయవాడలో విస్తృతమైన ఏర్పాట్లు చేయబడ్డాయి. ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నారు. ఆర్. టి. సి. వారు ప్రత్యేకంగా నూరు బస్సులను నడుపుతున్నారు. విజయవాడ పట్టణానికి అదనంగా వచ్చే హారువేల బస్సుల బయ్యం కేటాయించబడ్డాయి యాత్రికుల బసలవద్ద పాల సరఫరా కేంద్రాలు నెలకొల్పబడుతున్నాయి.

ఆరోగ్య రక్షణకు ఏర్పాట్లు

ఆరోగ్య రక్షణ కోసం కూడా అధికారులు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక ప్రజలకు కలరా ఇంజక్షన్లు యివ్వడమే కాక, గంటకు అయిదు వేలమందికి ఇంజక్షన్లు ఇవ్వగల ఒక కలరా జెట్‌గన్ విజయవాడ రైలు స్టేషన్‌వద్ద నెలకొల్పబడింది. దేశం మొత్తంలో ఇది ఒక్కటే కలరా జెట్‌గన్.

ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ తరువాత విజయవాడయే పెద్ద పట్టణం. దీని జనాభా మూడు లక్షలకు పైగా వుంటుంది. ఈశ్వరునినుంచి అర్జునుడు పాశుపతాస్త్రాన్ని సంపాదించిన స్థలమైనందున దానికి హిందూ పురాణాలలోకూడా మంచిపేరువుంది.

కృష్ణానదికి ఇక్కడ బ్యారేజివుంది. రాజకీయ, వాణిజ్య కేంద్రంగా కూడా దీనికి విశిష్టమైన ప్రాధాన్యం వుంది. హైదరాబాద్‌కంటె ఇక్కడే రాజకీయ నాయకుల విగ్రహాలు ఎక్కువగా వున్నాయి. రెండు రాజకీయ పక్షాలకు ఇది ప్రధాన కేంద్రం.

దక్షిణ భారతంలో బాగా బియ్యం వండే ప్రాంతంలో వున్నందున విజయవాడలో అనేక రైసు మిల్సు కూడా వున్నాయి. అంతేకాక, ఇది పిలిం డిస్ట్రిబ్యూటర్ల కేంద్రం కూడా.

హైదరాబాద్-విజయవాడ కంటె కాస్మాపాలిటన్ నగరమైనా, ఆంధ్రకు ఇదే విశిష్టమైన సాంస్కృతిక రాజధాని అని కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ కామరాజ్ అన్నారు (నా పై న్)

కృష్ణా పుష్కరాల సందర్భంలో విజయవాడలో యాత్రికుల సౌకర్యార్థం స్నానాలఘట్టం వద్ద ఏర్పాటు చేయబడిన ఉచిత చికిత్సా కేంద్రం

అమెరికా విదేశీ సహాయం బిల్లు

ప్రతినిధుల సభ ఆమోదం

వాషింగ్టన్, అక్టోబర్ 11— అమెరికా విదేశ సహాయం బిల్లును ప్రతినిధుల సభ నిన్న రాత్రి ఆమోదించింది. ఈ బిల్లుక్రింద విదేశాలకు అమెరికా 175 కోట్ల అమెరికన్ డాలర్లమేరకు సహాయం అందజేస్తుంది. అమెరికా విదేశీ సహాయాన్ని ప్రారంభించిన 20 సంవత్సరాలలో ఇంత మొత్తాన్ని ఎన్నడూ కేటాయించలేదు.

ఈ బిల్లును ప్రతినిధులసభ 125—93 ఓట్ల తేడాతో ఆమోదించింది.

సభకు హాజరుకావాలి సభ్యులకోసం కాంగ్రెసు నాయకులు వెతకడంవల్ల దానిపై ఓటింగ్‌లో రెండు గంటల జాప్యం జరిగింది. 432 మంది సభ్యులలో మెజారిటీ సభ్యులు చివరకు ఓటింగ్‌లో పాల్గొన్నారు.

ఇండియా, పాకిస్తాన్, టర్కీలతోసహా 13 దేశాలకు అభివృద్ధి బుణాలకు ప్రతినిధుల సభ 30 కోట్ల డాలర్లను మంజూరు చేసింది.

మద్రాసు ఎం.ఎల్.ఎ. మృతి

ఇంకా కారణాలు తేలనిస్థితి

మద్రాసు, అక్టోబరు 11 — మద్రాసు శాసన సభ్యుడు శ్రీ ఎస్. బాలసుబ్రహ్మణ్యం మరణం ఆత్మహత్య పరితమా లేక మరి ఏదయినా కారణం వున్నదా అన్న విషయం మద్రాసు పోలీసులకు నిన్నటి వరకు అంతుచిక్కలేదు

ఈ సందర్భంగా పోలీసు కమిషనర్ శ్రీ కుప్పుస్వామి కెమికల్ ఎగ్జామినర్ నివేదిక అందేంతవరకు తాము ఏమీ చెప్పజాలమని చెప్పారు.

బీహార్‌లోని వ్యక్తి

హరియానా ముఖ్యమంత్రి

శ్రీ బన్సీలాల్

నాలుగు మాసాంక్రితం హరియానా ఎన్నికలలో కాంగ్రెసు అఖండవిజయం పొందిన తరువాత ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన శ్రీ బన్సీలాల్‌కు తనను ఆ పదవికి ప్రతిపాదించిన శ్రీ భగత్ దయాళ్ శర్మతో ఇంతత్వరగా విరోధం రాగలదని ఎవ్వరు ఊహించలేదు, కాని, రాజకీయరంగంలో మైత్రి ఎంతసేపు? జగడ మెంతసేపు? ఎవ్వరైనా స్వార్థం అడ్డు రావాలే గాని!

ఈ నాలుగు మాసాలుగా ఇద్దరిమధ్యన పొడసూపిన అభిప్రాయ భేదాలు చినికి చినికి గాలివాన అయి, చివరికి బన్సీలాల్ మంత్రివర్గంలోని శర్మ అనుయాయులిద్దరు మంత్రి వర్గంనుంచి రాజీనామా చేశారు. చివరికి భగత్ దయాళ్‌శర్మ సి. సి. సి. అధ్యక్షుడు కావడానికి వీలులేదని శ్రీ బన్సీలాల్ పట్టుబట్టాడు—తనను ప్రధానిని చేసిన కామరాజ్ తిరిగి కాంగ్రెసు అధ్యక్షుడు కావడానికి వీలులేదని శ్రీమతి ఇందిరా గాంధి పట్టుబట్టినట్టు!

శ్రీ బన్సీలాల్ రాజకీయాలలో ఇంకా "బాలు"డనే చెప్పాలేమో! ఆయన హిస్సార్ జిల్లాలోని గోంపుర్ గ్రామంలో ఒక మధ్యతరగతి జాట్ కుటుంబంలో జన్మించాడు.

ఆయన ఒకప్పుడు లోహారు సంస్థానంలోని ప్రజాసంఘాల ప్రముఖ నాయకుడు.

శ్రీ బన్సీలాల్ కొంత కాలం హిస్సార్‌లో వ్యాయవాదిగా ప్రాక్టీసు చేశాడు. జాట్ నాయకులైన చౌధురి దేవీలాల్, శ్రీ కుంభరామ్‌ఆర్య ఆయనకు గురువులు. శ్రీ బన్సీలాల్‌ను 1959 లో శ్రీ దేవీలాల్ రాజ్య సభకు సభ్యుడుగా పంపారు.

రాజ్య సభకు వెళ్ళిన తరువాత శ్రీ బన్సీలాల్ శ్రీ గుల్జారీలాల్‌నందాకు సన్నిహితుడైనాడు. శ్రీ నందా ప్రోత్సాహంవల్లనే శ్రీ బన్సీలాల్‌ను మొన్న ముఖ్యమంత్రి పదవికి తన వర్గనాయకుడుగా శ్రీ శర్మ ఆమోదించాడు. 1966 లో శ్రీ బన్సీలాల్ రాష్ట్ర శాసనమండలి సభ్యత్వానికి పోటీ చేశాడు గాని, పార్టీలోని వీరికలవల్ల ఓటమి పొందాడు. 1967 జనరల్ ఎన్నికలలో ఆయన హరియానా అసెంబ్లీకి ఎన్నికై నాడు. మొన్నటి మధ్యంతరపు ఎన్నికలలో కూడా ఆ స్థానాన్ని నిలుపుకున్నాడు.

శ్రీ బన్సీలాల్ వయస్సు 41 సంవత్సరాలు.

—టి

సింహళంలో విదేశ కార్యాలయాల ప్రచురణలు

ప్రధాని సేనానాయకే వివరణ

కొలంబో, అక్టోబరు 11—సింహళంలో "పీకింగ్ రివ్యూ"తో పాటు దేశ చట్టాలను ఉల్లంఘించే పత్రికలు ఇంకా చాలా వస్తున్నవని ప్రధాని డడ్లీ సేనానాయకే విన్న పార్లమెంటులో వెల్లడించారు.

విదేశ దౌత్య కార్యాలయాలు ప్రచురిస్తున్న పత్రికల విషయంలో ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ సింహళం రక్షణ, విదేశాంగ శాఖలు జారీచేసిన సర్క్యులర్‌కు అనుగుణంగా పత్రికలను ప్రచురించడానికి అన్ని విదేశ సంస్థలకు అనుమతి కలదని అన్నారు.

కొన్ని ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెబుతూ "పీకింగ్‌రివ్యూ"పత్రికను సింహళ ప్రభుత్వం నిషేధించలేదని, కస్టమ్స్ శాఖ కలెక్టర్ సింహళం చట్టంలోని కొన్ని నిబంధనల మేరకు వ్యవహరించారని శ్రీ డడ్లీ సేనానాయకే వివరించారు.

అమెరికన్ సమాచార శాఖవారు "అమెరికన్ వ్యూపాయింట్"అనే పత్రికను ప్రచురించి సంపిణీచేస్తున్నట్టు కూడా ప్రధాని తెలియజేశారు.

మద్రాసు కార్పొరేషన్ ఎన్నికలు

కాంగ్రెస్ పార్టీ ప్రచారం ప్రారంభం

మద్రాసు అక్టోబరు 11— ఈ నెల 27 వ తేదీ జరగనున్న మద్రాసు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెసు ప్రచార కార్యక్రమానికి శ్రీ నిజలింగప్ప ప్రారంభం చేశారు.

ఉత్తర మద్రాసులోని ఒకసభలో మాట్లాడుతూ శ్రీ నిజలింగప్ప కాంగ్రెస్ తిరిగి అధికారంలోనికి వస్తేనే తప్ప జాతీయ సమైక్యం సాధ్యంకాదని చెప్పారు.

బయట ఒతిరులకు లొంగిన పార్టీలను నమ్మరాదని ఆయన హెచ్చరించారు.

ప్రాంతీయ, మత, భాషా విభేదాలను విస్మరించాలని ఆయన ఉద్బోధించారు.

కార్పొరేషన్‌కు కాంగ్రెస్ ఎన్నికయిన పక్షంలో శక్తివంతమైన పరిపాలన నిర్వహించగలదని తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సి. సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.

శ్రీ నిజలింగప్ప దక్షిణ మద్రాసులో ఎన్నికల ప్రచారాన్ని రేపు ఆరంభిస్తారు.

ఎన్నికలకు 395 మంది పోటీ

మద్రాసు, అక్టోబర్ 11— నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరు రోజు అయిన నిన్నటికి మద్రాసు కార్పొరేషన్‌లోని 120 స్థానాలకు 395 మంది అభ్యర్థులు రంగంలో నిలబడివున్నారు.

34 దినిజన్లలో ముఖాముఖి పోటీ జరుగుతుంది. ఇందు 30 స్థానాలలో కాంగ్రెస్, డి. ఎం. కె. మధ్య జరుగుతుంది.

మొత్తం 120 స్థానాలకు కాంగ్రెస్ పోటీ చేస్తున్నది. డి. ఎం. కె. తాను స్వయంగా 96 స్థానాలకు పోటీచేస్తూ మిగతా స్థానాలను తనతో పొత్తు కలిసిన పార్టీలకు కేటాయించింది.

మొట్టమొదటసారిగా జనసంఘ్ పార్టి 14 స్థానాలకు పోటీచేస్తున్నది.

స్వతంత్రపార్టీ టికెట్లపై పోటీచేసే వారిలో శ్రీ సి. రాజగోపాలాచారి కుమారుడు శ్రీ సి. ఆర్. నరసింహన్ వున్నారు.

ఎన్నికల ప్రచారం ఉధృతంగా సాగుతున్నది. డి. ఎమ్. కె. పార్టి తరపున రాష్ట్ర మంత్రులు బహిరంగ సభలలో పాల్గొంటున్నారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు డిప్యూటీ మేయర్ అధ్యక్షత వహించగల ఏ సమావేశంలో నైనా తాము పాల్గొనబోమని ప్రకటిస్తూ తిరువేంద్రం కార్పొరేషన్ కౌన్సిల్ నుంచి అక్టోబర్ ఎనిమిదవ తేదీన కాంగ్రెస్ కౌన్సిలర్లు వాకౌట్ చేశారు.

"వర్ధమాన దేశాలమధ్య సమైక్యం అవసరం"

బొగోటాలో శ్రీమతి ఇందిరాగాంధి ఉద్ఘాటన

కారకాస్ విమానాశ్రయంలో భారత ప్రధానికి వెనెజులా ప్రెసిడెంట్ ప్రభృతుల స్వాగతం

బొగోటా, అక్టోబర్ 11— వర్ధమాన దేశాలు సమైక్యంగా కృషి చేసినప్పుడే వాటి సమస్యలను సంపన్న దేశాలు అవగాహన చేసుకొనగలవని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నే డిక్కడ స్పష్టంచేశారు

కారకాస్ బయలుదేరేముందు ఆమె ఇక్కడ ఒక పత్రికాగోష్ఠిలో ప్రసంగిస్తూ ఇండియా, లాటిన్, అమెరికాల మధ్య వాణిజ్యం, తదితర సంబంధాలు మరింత పటిష్టం కావలవన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.

వియత్నాం సమస్య

వియత్నాం, బయ్రాఫాను గురించి ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీమతి ఇందిరా గాంధి సమాధానం చెబుతూ సైనిక బలం ఏ సమస్యను పరిష్కరించజాలదని, బల ప్రయోగం పరిస్థితి విషమించడానికి మాత్రమే తోడ్పడగలదని ఆమె అన్నారు.

భారత-చైనా సంబంధాలు

భారత-చైనా సంబంధాలను గురించి ప్రస్తావిస్తూ రెండు దేశాల మధ్య సంఘర్షణలు తిరిగి ఉత్పన్నమయ్యేది, లేదీ చెప్పడం కష్టమని ఆమె అన్నారు.

ఇండియా ఉత్తర సరిహద్దులలో చైనా సేనలు కలవని. అందువల్ల భారతదేశం అప్రమత్తతతో వుండాలని. సంఘర్షణలకు దారితీసే చర్యలను ఇండియా తీసుకొనబోదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

ప్రధాని ఇందిర కారకాస్ ఆగమనం

విమానాశ్రయంలో ప్రెసిడెంట్ లియోని స్వాగతం

కారకాస్ (వెనెజులా) అక్టోబరు 11— వెనెజులాలో పర్యటించడానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నే డిక్కడకు విమానంలో బొగోటానుంచి వచ్చారు.

ఆమెకు విమానాశ్రయంలో వెనెజులా ప్రెసిడెంట్ రావుల్ లియోని ప్రభృతులు స్వాగతం చెప్పారు.

మహత్తర శాంతికాముక రాజ్యం ప్రధానికి స్వాగతం చెప్పడం తమ సంతోషదాయకమని ప్రెసిడెంట్ లియోని అన్నారు.

వెనెజులా, ఇండియాల అభివృద్ధికి ఉభయదేశాలు చేస్తున్న కృషిని గురించి లియోని ప్రస్తావించారు.

ఇందిరా గాంధి సమాధానం

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వెనెజులా ప్రెసిడెంట్ స్వాగతానికి సమాధానం చెబుతూ వెనెజులా వంటి అభివృద్ధి చెందుతున్న దేశం సందర్శించడం తనకు సంతోషకరంగా వున్నదని అన్నారు. దేశ ప్రజల ప్రమాణాలను పెంచడానికి, పారిశ్రామిక అభివృద్ధికి ఆ ప్రభుత్వం జరుపుతున్న కృషిని ప్రధాని ఇందిరా గాంధి ప్రశంసించారు.

ప్రధానికి కారకాస్ విమానాశ్రయంలో రెండు వేల మందికి పైగా స్వాగతం చెప్పారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వెనెజులా ప్రెసిడెంట్ నివాస గృహాన్ని సందర్శించి, ఆ తర్వాత అక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ఇండియా ఆర్థిక, రాజకీయ జీవనానికి సంబంధించిన పెక్కు ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

ఆమె భారత కాలమానం ప్రకారం ఈ సాయంత్రం 5.45 గంటలకు ట్రినిడాడ్ బయలుదేరుతారు.

"ఐక్యతాభావం విడనాడకూడదు"

కేరళ యునైటెడ్ ఫ్రంట్ పార్టీలకు శ్రీ శివరామభారతి హెచ్చరిక

కాలికట్, అక్టోబరు 11— కేరళ సంయుక్త సోషలిస్టు పార్టి అధ్యక్షులు శ్రీ కె. ఎ. శివరామ భారతి ఐక్యతాభావం నశించిననాడు దేశంలోని కొన్నిరాష్ట్రాలలో యునైటెడ్ ఫ్రంట్‌లకు పట్టినగతే పడుతుందని కేరళ యునైటెడ్ ఫ్రంట్ పార్టీలకు హెచ్చరిక చేశారు.

కో-ఆర్డినేషన్ కమిటీ నిర్ణయాలను అన్ని పార్టీలు ఆమోదించినందు ఐక్యత తగ్గకుండా వుండగలదని శ్రీ భారతి అన్నారు.

భూసంస్కరణ బిల్లులో భూములపై యాజమాన్యం ప్రభుత్వానికిస్తున్న నిబంధన గొప్ప విప్లవాత్మకమైనదని ఆయన పేర్కొన్నారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టి అక్టోబర్ 23 వ తేది చేయతలపెట్టిన సమ్మెలో తాము పాల్గొనడం గురించి ఎట్టి నిర్ణయం జరగలేదని ఆయన చెప్పారు.

పెత్తందారు

"ఎవరు దెయ్యం?"

వియత్నాం శాంతిసాధనలో సోవియెట్ యూనియన్ పాత్ర

అత్యంత ప్రధానమైనదని నిక్సన్ భావన

మెరైన్, అక్టోబరు 11— వియత్నాంలో శాంతిసాధనకు సంప్రతింపులు జయప్రదం కావడానికి మాస్కో ప్రముఖ పాత్ర నిర్వహించవలసి వున్నదని అమెరికా అధ్యక్ష పదవికి పోటీచేస్తున్న రిపబ్లికన్‌పార్టీ నాయకుడు రిచర్డు నిక్సన్ విశ్వసిస్తున్నారు

నిక్సన్ అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైనపక్షంలో వియత్నాంలో శాంతిసాధనకు సోవియెట్ యూనియన్ ప్రముఖపాత్ర నిర్వహించడానికి వీలుగా దౌత్య పద్ధతులద్వారా యత్నించదగలరని ఆయన సమిహిత వర్గాల వారు పేర్కొంటున్నారు.

వియత్నాం సమస్యకు గౌరవప్రదమైన పరిష్కారం కనుగొనడానికి తాను ప్రయత్నించగలనని తన ప్రచారం సందర్భంలో చెబుతూనే. అర్థవంతమైన సంధానంలో హానోయ్ పాల్గొనేటట్టు ఒప్పించడానికి పైవిధంగా వత్తిడి తీసుకొనిరాగలనని చెబుతున్నారు.

వియత్నాం శాంతిసాధనకు జరిగేకృషిలో మాస్కో ప్రముఖపాత్ర నిర్వహించడానికి వీలుగా కూడా నిక్సన్ కృషి చేయగలరని ఆ వర్గాలవారు తెలియజేస్తున్నారు.

"సైగాన్‌లో సైనిక తిరుగుబాటు జరగలేదు"

ప్రెసిడెంట్ థియూ ప్రకటన

సైగాన్, అక్టోబర్ 11— దట్టమైన తమ లక్ష్యాల సాధనకు కొంతమంది సైనికోద్యోగుల మద్దతు కలదని "కొంతమంది" చెప్పుకుంటున్నారని దక్షిణ వియత్నామ్ ప్రెసిడెంట్ గుయెన్‌వాన్ థియూ నిన్న రాత్రి ఇక్కడ వెల్లడించారు

ఇటీవల తమ ప్రభుత్వం సైనిక తిరుగుబాటును అణచివేసినట్టు వచ్చిన వార్తలను ఆయన నిర్ద్వంద్వంగా ఖండించారు.

ముందు జాగ్రత్త చర్యగా తమ సైనికులను అప్రమత్తంలో వుండవలసిందిగా ఆదేశించడం జరిగినదని ఆయన అన్నారు.

థియూ ఈ ప్రకటన చేయడంలో సైన్యాన్ని అప్రమత్తంగా వుండవలసిందిగా థియూ స్వయంగా ఉత్తర్వు జారీచేశారని, తిరుగుబాటుకు ఎట్టి ప్రయత్నం జరిగినా అణచివేయ వలసిందిగా ఆదేశించారని "సైగాన్ పోస్టు" అనే ఇంగ్లీషు పత్రిక ప్రకటించిన వార్త తర్వాత ఏర్పడిన గందరగోళ పరిస్థితి తీవ్ర స్థాయికి చేరింది.

ప్రజలు సమైక్యంగా వుండాలని థియూ విజ్ఞప్తిచేస్తూ, ప్రజాభిప్రాయాన్ని పెడత్రోవ పట్టించడానికి కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నవని తన ప్రభుత్వం విదేశీయులకు అమ్ముడు పోయినవని కొంత మంది విశ్వసిస్తున్నారని ఆయన అన్నారు.

జనరల్ దువాంగ్‌వాన్ మిన్హ్ గత శనివారం రాత్రి సైగాన్ తిరిగి రావడంలో తటస్థ్య విధానం అవలంబించడానికి, కమ్యూనిస్టు వ్యతిరేక విధానాన్ని మార్చుకొనడానికి తన ప్రభుత్వం సిద్ధంగా వున్నదని భావించవలసిన అవసరంలేదని ప్రెసిడెంట్ థియూ దేశ ప్రజలకు స్పష్టం చేశారు.

ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

దక్షిణ వియత్నాం ప్రభుత్వంపై తిరుగుబాటుకు యత్నం జరిగినదని, దాన్ని అణచివేశారని ఇటీవల వచ్చిన వార్తలను ప్రెసిడెంట్ కార్యాలయం ఖండించింది.

ఈ వదంతులను కమ్యూనిస్టులు, బాధ్యతారహితమైన వ్యక్తులు ప్రచారం చేశారని ఒక ప్రకటనలో పేర్కొన్నది.

కొంతమంది అరెస్టు చేసినట్టు వచ్చిన వార్తలను గురించి ప్రస్తావిస్తూ ఇవి సైనిక స్థావరాలరక్షణకు ఉద్దేశించినట్టివని ఆ ప్రకటనలో స్పష్టంచేశారు.

మెకాంగ్ డెల్టాలోని రెండు నగరాలపై గెరిల్లాల దాడి

ఇద్దరు మృతి : 35 మందికి గాయాలు

మెకాంగ్, అక్టోబర్ 11— మెకాంగ్ డెల్టాలోని రెండు రాష్ట్ర రాజధానులపై కమ్యూనిస్టులు వేటి శ్లేష్మాడుయూన మోర్టార్లతో దాడి జరపగా ఇద్దరు మరణించారు. 35 మంది గాయపడినారు.

దక్షిణ వియత్నాంలో పెద్ద ఎత్తున రెండు వైపుల మధ్య పోరాటం జరిగినట్టు వార్తలు లేవుకాని అమెరికా వైమానిక దళానికి చెందిన బి. 52 యుద్ధ విమానాలు నిన్నైనిక మండలంపాటి ఉత్తర వియత్నాంపై ఎత్తిమిడిపారు దాడి చేసినవి.

సైగాన్ చుట్టుప్రక్కల అమెరికా సైనికులు పెద్ద ఎత్తున అయుధాలు, మందుగుండు సామగ్రి ఎట్టుకొన్నారు.

గాంధి శత జయంత్యుత్సవ సంవత్సరంలో 73 లక్షల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడానికి శేరిఖాదీ, గ్రామ పరిశ్రమల బోర్డు నిశ్చయించినట్టు తిరువేంద్రం వార్త.

రొడీషియా స్వాతంత్ర్య సమస్య

విల్సన్, స్మిత్‌ల చర్చల సరళి

సాల్స్‌బరీ, అక్టోబరు 11— స్వతంత్ర రొడీషియా ప్రభుత్వంలో అఫ్రికన్లు పాల్గొనడానికి సంబంధించిన సమస్యపై బ్రిటిష్ ప్రధాని విల్సన్, రొడీషియా ప్రధాని ఇయాన్ స్మిత్‌ల మధ్య జరిపిన చర్చలు గురించి వివరించినవి

ఈ సమావేశం నిన్న రాత్రి అనుకున్నదానికంటె రెండు గంటలు ముందుగానే వాయిదాపడింది.

ప్రధానమైన సమావేశంలో ఉత్పన్నమైన సమస్యలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా రూపొందించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసినట్టు ఉద్యోగులు చెప్పారు.

నిన్న సాయంత్రం స్మిత్ తిరిగి విల్సన్‌ను కలుసుకొన్నాడు.

నిన్న ఉదయం, సాయంత్రం సమావేశాలలో చర్చలు సామరస్య ధోరణిలో లేవని బ్రిటిష్ ప్రతినిధి చెప్పారు.

నిన్నటి సమావేశంలో వారు ఏ అంశాలను గురించి చర్చించినవని నిర్దిష్టంగా చెప్పడానికి ఆయన నిరాకరించారు. అయితే రొడీషియా స్వాతంత్ర్యాన్ని గుర్తించడానికి బ్రిటన్ సూచించిన ఆరు సూత్రాలలో మొదటి అంశాన్ని గురించి తీవ్ర స్థాయిలో చర్చలు జరిగినట్టు అభిజ్ఞవర్గాల వారు వెల్లడించారు.

లైట్‌హౌస్‌లు & లైట్ షిప్పుల శాఖ

గోపాల్‌పూర్ లైట్‌హౌస్ వద్ద ప్రహరీగోడ కట్టడానికిగాను డైరెక్టరీ జనరల్ ఆఫ్ లైట్ హౌసెస్ అండ్ లైట్ షిప్స్, మినిస్ట్రీ ఆఫ్ ట్రాన్స్‌పోర్టు అండ్ షిప్పింగ్ ట్రాన్స్‌పోర్టు భవన్, న్యూఢిల్లీ వారిచే 1968 నవంబరు 15 వరకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. అందచే యబడిన ఖర్చు 58. 68. టెండరు పారంధర పెట్టుకు అయిదు రూపాయలు ఇతర వివరాలకు 25.9.68 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవలెను.

davp 700 21) 68

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము.

బహిరంగ వేలం నోటీసు

కాకినాడ ఫారెస్టు డివిజనులోని బేరన్ పుగాకు సీజను ఏమిత్తం ప్రత్యేకింపబడిన పుల్ల కూపులు, మరియు సున్నంపాడు కన్వర్జన్ కూపులోని వెదురు పాటలు, కాకినాడ జిల్లా ఫారెస్టు ఆఫీసువారిచే గాని, వారి అనుమతి పొందిన వేరొకరిచే గాని కాకినాడలో వున్న వారి కార్యాలయము ఆవరణలో 28.10.1968 వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు మొదలుకొని బహిరంగముగా వేలం వేయబడును.

వివరములు. కాకినాడ జిల్లా అటవీ శాఖాధికారిగారి కార్యాలయము నుండి స్వయముగా గాని, వ్రాతమూలకముగా గాని పొందవచ్చును.

కాకినాడ, (సం) పి. యల్ మారెడ్డి
ది. 4.10.68 జిల్లా అటవీ శాఖాధికారి

వర్గీకృత ప్రకటనలు

అద్దెకు ఇవ్వబడును

మిల్లు అద్దె టెండరు

కృష్ణాజిల్లా, మచిలీపట్నము. రాజా పేటలో గల మాజేటివారి రైస్ అండ్ ఆయిల్ మిల్లును 5.11.68 లగాయతు 30.10.70 వరకు వచ్చే బియ్యం, వేరుశనగ నూనె వగైరా అయిల్సును తయారుచేసికొనుటకు అద్దెకుగాను టెండరు 1.11.'68 లోగా రు 1000/- ధరావతుతో తీసుకుని 2.11.68 సాయంత్రం 4.00 లకు యీ క్రింది అడ్రసు వద్ద విచారింపబడును ఈ మిల్లు కొనదలచినవారు ముందుగా వచ్చి మాట్లాడుకొనగలరు. వివరములకు మాజేటి వెంకట నాగభూషణరావు, 21/62, బుట్టాయి పేట, మచిలీపట్నం. ఫోను : 240, 541.

సవరణ

కృష్ణాజిల్లా పరిషత్ ఉద్యోగులకు దరఖాస్తులను కోరుతూ వెలువరించబడిన ప్రకటనకు ఈ క్రింది సవరణ చేయడమైనది.

"నాల్గవ పేరాలో సూచించినట్లు గాక, షెడ్యూల్డు కులములు, మరియు షెడ్యూల్డు కొండజాతులకు చెందిన దరఖాస్తుదారులు మాత్రమే 5 రూపాయలు రుసుము చెల్లించవలసరములేదు వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్థులు విధిగా 5 రూపాయలు రుసుము చెల్లించవలసి ఉలానాను అప్లికేషనుతో జతపర్చవలయును. వెనుకబడిన తరగతుల అభ్యర్థులకు వయోపరిమితి 35 ఏటి మినహాయింపు వుండదు

(సం) ఎం సత్యనారాయణ,
కార్యదర్శి జిల్లాపరిషత్, కృష్ణా

సాబా సమస్యపై న్యూయార్క్‌లో చర్చలు

ఏ క్షణంలోనైనా ప్రారంభం కాగలవని మలేసియా ప్రకటన

కౌలాలంపూర్, అక్టోబరు 11— మలేసియా, ఫిలిప్పీన్స్‌ల మధ్య ప్రాథమిక శాంతి సంధానాలు సమితిలో "ఎప్పుడైనా" ప్రారంభం కావచ్చునని విదేశాంగ శాఖ ప్రతినిధి నిన్న చెప్పారు.

ఈ సంధానాలు ఫిలిప్పీన్స్ విదేశాంగ మంత్రి పిన్కినోరామోస్, అమెరికాలోని మలేసియా రాయబారి అంగ్ మోకిలిన్ లమధ్య జరుగుతాయని ఆయన అన్నారు.

ముందుగా ఎట్టి షరతులు లేకుండా మంత్రులస్థాయి చర్చలకు తాము అంగీకరించగలమని ఫిలిప్పీన్స్ తెలియజేసినట్టు మనిలా నుంచి వచ్చిన వార్తలను ఆయన ఖండించారు.

ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ సూచన

మనిలా, అక్టోబర్ 11— సాబా సమస్య పరిష్కారానికి దాన్ని మధ్యవర్తి తీర్పుకు వదలడం ఒక మార్గమని ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ ఫెర్డినాండ్ మార్కోస్ సూచించారు.

మిరాండో దీవిలో ఆయన ప్రసంగిస్తూ ఈ సమస్య పరిష్కారానికి ఫిలిప్పీన్ ఒక మధ్యవర్తిని, మలేసియా ఒక మధ్యవర్తిని సూచించాలని, వారిరువురూ కలసి ఆ సంఘం అధ్యక్షుడుగా మరొకరిని ఎన్నుకొనాలని ఆయన అన్నారు

మనిలా ఒప్పందానికి ఉభయ దేశాలు కట్టుబడివుండాలని కూడా ప్రెసిడెంట్ మార్కోస్ సూచించారు.

ఇజ్రాయెల్ దురాక్రమణకు అమెరికా ప్రోత్సాహం

సమితి జనరల్ అసెంబ్లీలో ఈజిప్టు విమర్శ

న్యూయార్క్, అక్టోబరు 11— పశ్చిమ ఆసియాలో శాంతిస్థాపనకు ఇజ్రాయెల్ ఇటీవలచేసిన ప్రతిపాదనలను అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రి మహమ్మద్ రియాద్ త్రోసిపుచ్చుతూ ఇజ్రాయెల్ దురాక్రమణ చర్యలను అమెరికా ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు

సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ మూడు అరబ్ రాజ్యాలకు చెందిన ప్రాంతాన్ని ఆక్రమించుకొని వున్న ఇజ్రాయెల్‌కు అమెరికా అయుధాలను, విమానాలను సరఫరా చేయడం శాంతి సాధనకు ఏవిధంగానూ తోడ్పడబోదని విమర్శించాడు.

ఇజ్రాయెల్‌కు ఫాంటమ్ ఎఫ్-4 జెట్ యుద్ధ విమానాలను విక్రయించే విషయమై సంప్రతింపులకు తాము సిద్ధంగా వున్నట్టు అమెరికా నిన్న చేసిన ప్రకటనకుకాని, పశ్చిమఆసియాలో శాంతి సాధనకు గత మంగళవారంనాడు అసెంబ్లీలో ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి అబాఇబాన్ సూచించిన తొమ్మిది అంశాల పథకాన్ని గురించి కాని ఆయన నిర్దిష్టంగా ప్రస్తావించలేదు.

ఒకవైపున శాంతి ప్రతిపాదనలు పల్లిస్తూనే సమితి ప్రతినిధి గున్నర్ జారింగ్ పశ్చిమ ఆసియాలో శాంతికోసం చేస్తున్న కృషికి ప్రోత్సహమివ్వడంలేదని రియాద్ పేర్కొన్నారు.

జాన్సన్ ప్రకటనపై కయిరో విమర్శ

కయిరో, అక్టోబరు 11— సూపర్ సానిక్ విమానాలను ఇజ్రాయెల్‌కు విక్రయించడానికిగల అవకాశాలను గురించి సంధానాలు ప్రారంభించడానికి తాను నిర్ణయం గైకొన్నట్టు ప్రెసిడెంట్ జాన్సన్ చేసిన ప్రకటనను కయిరో రేడియో నిన్న తీవ్రంగా విమర్శించింది.

ఈ ప్రకటనవల్ల పశ్చిమ ఆసియాలో శాంతి సాధనకు అవకాశాలు సన్నగిలినవని. ఇజ్రాయెల్ తన విద్రోహ వైఖరిని కొనసాగించడానికి అవకాశ మేర్పడినదని ఆ రేడియో పేర్కొన్నది.

పశ్చిమ ఆసియా సంక్షోభానికి శాంతియుత పరిష్కారం కనుగొనాలని అమెరికా అభిలషిస్తున్నట్టు ప్రకటనచేసి కేవలం మాత్రమే ఈ నిర్ణయం అశ్చర్యాన్ని కలుగజేస్తుందని కయిరో రేడియో విమర్శించింది.

ఈ కొత్త పరిస్థితికి అరబ్ రిపబ్లిక్ అంగీకరించడంలేదని కూడా ఆ ప్రకటనలో స్పష్టంచేశారు.

తమ హక్కులను పరిరక్షించుకొనడానికి, ఇజ్రాయెల్ ఆక్రమిత ప్రాంతాలకు విమోచన కల్పించడానికి ఎట్టి త్యాగాలు చేయవలసివచ్చినా తాము వెనుదీయబోమని కయిరో రేడియో హెచ్చరించింది.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, అక్టోబరు 11—

వెండి 1 కిలోగ్రాము	560.00
10 గ్రాములు	5.65

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	400.00
పాంకొల్లులో	390.00
అమలాపురంలో	370.00

ధాన్యం (కొత్తవి)

అక్కుబ్లు	52.00
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్కుబ్లు	107.00
నెంబర్లు	120.00

అపరాలు

కందులు	110.00
మినుములు	118.00
పెసలు	108.00
శనగలు	95.00
వేరుశనగ నూనె	384.00

మద్రాసు

మద్రాసు, అక్టోబర్ 11— (ఓపెనింగ్)

వేరుశనగపప్పు	146.00
వేరుశనగ నూనె	365.00
వేరుశనగ పిండి	40.50
అముదం నూనె	280.00

పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సహాయం

ఇండియాకు ఆందోళనకరమని శ్రీ భగత్ స్పష్టీకరణ

వాషింగ్టన్, అక్టోబర్ 11— పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సహాయం చేయడం వల్ల ఉద్రిక్తత ఏర్పడగలదని, అందుకు మాస్కోకు ఇండియా తన ఆందోళనను తెలియజేసినదని భారత విదేశాంగ శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న ఇక్కడ చెప్పారు.

అయితే ఇందుకు మాస్కో మాత్రం ఎట్టి ఆందోళన కనబరచలేదని ఆయన అన్నారు.

సోవియెట్ యూనియన్‌తో తన సంబంధాలు మైత్రిపూర్వకమైనవిగా ఇండియా వర్ణిస్తున్నదని. అయినా సరఫరాచేసే ఆయుధాలను పాకిస్తాన్ మాపైనే ఉపయోగించగలదన్న విషయం భారత ప్రభుత్వానికి స్పష్టంగా తెలుసునని శ్రీ భగత్ అన్నారు.

న్యూయార్క్‌లో సమితి జనరల్ అసెంబ్లీ ప్రారంభ సమావేశంలో పాల్గొన్న తర్వాత ఆయన ప్రస్తుతం వాషింగ్టన్‌లో వున్నారు.

వాషింగ్టన్‌లో రోస్టోవ్‌తో భగత్ చర్చలు

వాషింగ్టన్, అక్టోబర్ 11— భారత విదేశాంగశాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. ఆర్. భగత్ నిన్న ఇక్కడ రోస్టోవ్ సోదరులు— ప్రెసిడెంట్ సలహాదారు వాల్టర్ రోస్టోవ్ విదేశాంగశాఖ ఉపమంత్రి యుగెన్ రోస్టోవ్ పాకిస్తాన్‌కు రష్యా ఆయుధ సరఫరా రెండు దేశాలకు ఆసక్తికరమైన ఇతర అంశాలను గురించి చర్చించారు.

సమితి జనరల్ అసెంబ్లీలో పాల్గొంటున్న భారత ప్రతినిధి వర్గానికి శ్రీ భగత్ నాయకుడు. ఆయన న్యూయార్క్‌లో అమెరికా విదేశాంగమంత్రిని కలుసుకొన్నారు.

భగత్ ఇవాళ కూడా విదేశాంగ విధానంపై చర్చలను కొనసాగిస్తారు.

సోవియెట్ గూఢచారి అరెస్టు

బ్రస్సెల్స్, అక్టోబరు 11— నాటో సంస్థలో పనిచేసే టర్కీ ఉన్నతాధికారిని "సోవియెట్ గూఢచారి" అనే ఆరోపణతో అరెస్టు చేశారు

నాటో బలాలకు సంబంధించిన పత్రాలను ఫొటో తీస్తున్న సమయంలో ఆ అధికారిని అరెస్టు చేసినట్టు అధికార రీత్యా తెలియ వచ్చింది.

వ్యవసాయాభివృద్ధికి 600 కోట్ల పెట్టుబడి

చతుర్థ ప్రణాళికలో కేటాయించనున్నట్టు కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ వెల్లడి

కాంచీపురం, అక్టోబరు 11— దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆహార సంక్షోభాన్ని అధిగమించే దృష్టితో చతుర్థ ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధికి 600 కోట్ల రూపాయలను ఖర్చుచేయదలచినట్టు నిన్న ఇక్కడ కేంద్ర ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ తెలియజేశారు

ఇక్కడ మునిసిపల్ కౌన్సిల్ సమర్పించిన పౌరసన్మాన పత్రానికి సమాధానమిస్తూ దేశంలోని రైతులలో నూటికి 80 వంతుమంది చిన్నతరగతికి చెందినవారేనని, ఆహారోత్పత్తిని హెచ్చించడానికై వారికి తగినకార్యాలను కల్పించడానికి ప్రభుత్వం కాయకష్టులు కృషిచేస్తున్నదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ స్పష్టంచేశారు

జిల్లాలలో ఉత్సాహవంతులైనవారు ట్రాక్టర్లను కొనుగోలు చేస్తే సన్నకారు రైతులకు వాటిని నామమాత్రమైన రేటుకు అద్దెకు ఇవ్వవచ్చునని శ్రీ జగ్‌జీవన్‌రామ్ సూచించారు.

తర్వాత గాంధి భవన్‌లో అఖిల పక్ష మహాత్మా గాంధీ శత జయంత్యుత్సవ సంఘం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ దోపిడీ నుంచి విముక్తమైన సమాజాన్ని సంస్థాపించడ మొక్కటే మహాత్మాగాంధీకి తోహ్ఫా అర్పించడానికి మార్గమని శ్రీజగ్‌జీవన్‌రామ్ ఉద్బోధించారు.

రజకుల సమస్యలు పరిష్కరించాలి

అఖిలభారత రజకసంఘం సమావేశం తీర్మానాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 11— అఖిలభారత రజకసంఘం కార్యవర్గం బంజరుభూములు లభించిన పక్షంలో తమ వృత్తి కార్యక్రమాలకుగాను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరింది.

రెండు రోజులపాటు కార్యవర్గ సమావేశాలు ఇక్కడ జరిగాయి.

సహకార సంఘాల స్థాపనకు ఆర్థిక సహాయం చేయవలసిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తిచేయాలని కార్యవర్గం నిర్ణయించినట్టు శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

రజక సమాజాన్ని షెడ్యూల్డు కులాల లిస్టులో చేర్చాలని కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరాలని కూడా నిర్ణయించారు.

రజకుల సమస్యలు మున్సిపల్ పరిపాలనా శాఖ లేక ప్రజారోగ్య శాఖ చూడాలని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

దోబీఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం 80 లక్షల రూపాయలు ఎన్నాళ్ళక్రితమో మంజూరు చేసినప్పటికి ఇంతవరకు ఒక్కటైనా పనికూడా జరగలేదని శ్రీ వెంకటేశ్వరరావు చెప్పారు.

రజకసమస్యలు ప్రభుత్వం పట్టించుకొనని పక్షంలో సత్యాగ్రహం ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు.

పుష్కరాలలో క్షేత్ర ప్రచార విభాగం కార్యక్రమాలు

గుంటూరు, అక్టోబరు 11— భారత ప్రభుత్వ క్షేత్ర ప్రచార విభాగం కృష్ణా పుష్కరాల సందర్భంలో భారీ ఎత్తున ప్రచార కార్యక్రమాలను ఏర్పాటు చేయనున్నది.

ఎగ్జిబిషన్‌లో ప్రతిరోజూ సమాచార చలనచిత్రములు, బుర్రకథ, హరికథ మొదలైన పాంస్కృతిక ప్రదర్శనలు వుండును, ఇవిగాక విజయవాడ, సీతానగరం, గొల్లపూడి, పేదాపి, అమరావతి, శ్రీకాకుళం, ఇబ్రహీంపట్నం, కొల్లూరు, పెనుమూడి, ఈపూరు, మున్నంగి, వైకుంఠపురం, పులిగడ్డ మొదలైన రేవులుగల స్థలములలో కూడా పుష్కర దినములలో సినిమాలు, బుర్రకథ, హరికథ మొదలైన కార్యక్రమాలు నిర్వహింపబడతాయి.

ఇందుకనిమిత్తం, హైదరాబాదు, వరంగల్లు, గుంటూరులనుంచి క్షేత్ర ప్రచారశాఖ అధికార్లు సంతవర్ష ప్రణాళికలు, కుటుంబ నియంత్రణ, వ్యవసాయ పురోగతి పొదుపు మున్నగు అంశాలపై ప్రచారం నిర్వహిస్తారు.

విజయవాడలో విశ్వ హిందు పరిషత్తు సభలు

విజయవాడ, అక్టోబర్ 11— ఆంధ్రప్రదేశ్ విశ్వహిందూ పరిషత్ ప్రాంత సమ్మేళనం ఈ నెల 12, 13 తేదీలలో విజయవాడ పాతబస్తీలో గాంధీజీ మునిసిపల్ హైస్కూలు ఆవరణలో జరుగును.

ఈ నెల 12, 13 తేదీలలో ప్రాంతీయ సమ్మేళనములు జరుగును.

12 వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ప్రతినిధుల సమావేశం, సాయంత్రం అయిదు గంటలకు సార్వజనీన సభ, అక్టోబరు 13 వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు సాధు, పండిత ప్రబోధకాదుల సమ్మేళనం, మధ్యాహ్నం 2.30 గంటలకు ధర్మకర్తల, ధర్మ సంస్థల నిర్వాహకుల సమ్మేళనం, సాయంత్రం సార్వజనీన సభ జరుగును.

బొంబాయిలో బౌద్ధ మహాసభ

అక్టోబర్ 23 వ తేదీన ప్రధానిచే ప్రారంభోత్సవం

బొంబాయి, అక్టోబర్ 11— భారతీయ బుద్ధధర్మ పరిషద్ ఆధ్వర్యాన ఇక్కడ అక్టోబర్ 23 వ తేదీన ప్రారంభంకానున్న రెండు రోజుల మహాసభకు దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి మూడు వేల మంది ప్రతినిధులు, 30 మంది భిక్షువులు సమేతంగా మూడు లక్షలమంది పైగా బౌద్ధులు హాజరుకాగలరని భావిస్తున్నారు.

ఈ విషయాన్ని నిన్న ఇక్కడ భారతీయ బుద్ధ మహాసంఘం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ప్రొఫెసర్ ఆర్. డి. భండారే విలేకరులకు తెలియజేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఈ మహాసభకు ప్రారంభోత్సవం చేస్తారు.

థాయిలెండ్ రాయబారి శ్రీ చిట్టి సుప్రాంతకుల్ ముఖ్య అతిథిగా వుంటారు. ఇండియాలో సింహళం హైకమిషనర్ శ్రీ నిరిపెరేరా కూడా ఈ సభకు హాజరౌతారు.

మొత్తం దేశంలో అయిదు కోట్లమంది బౌద్ధులున్నారని, వారిలో 28 లక్షల మంది మహారాష్ట్రలోనే వున్నారని శ్రీ భండారే చెప్పారు.

హిందువులకు, బౌద్ధులకు మధ్య ఏర్పడిన కొన్ని అపోహలను తొలగించాలన్న ప్రధానోద్దేశంతో ఈ మహాసభను ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు.

"అవసరమైతే బలప్రయోగానికి సిద్ధమే"

పశ్చిమ ఆసియా సమస్యపై ప్రెసిడెంట్ నాసర్ హెచ్చరిక

కయిరో, అక్టోబర్ 11— పశ్చిమ ఆసియా సంక్షోభానికి గౌరవప్రదమైన శాంతియుత పరిష్కారం కుదరని పక్షంలో ఈజిప్టు బలప్రయోగానికి సిద్ధం కాగలదని ప్రెసిడెంట్ నాసర్ నిన్న రాత్రి హెచ్చరించారు.

అరబ్ సోషలిస్టు యూనియన్ కేంద్ర సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ పశ్చిమ ఆసియాలో తాజా పరిణామాలను గురించి వివరించారు.

ఆ కమిటీ ప్రతినిధి డాక్టర్ మహమ్మద్ అబ్దుర్ సలామ్ ఎల్-జాయత్ పత్రికలవారితో మాట్లాడుతూ పశ్చిమ ఆసియా సమస్యకు గౌరవప్రదమైన శాంతియుత పరిష్కారాన్ని దేనినైనా తాము ఆమోదించగలమని నాసర్ స్పష్టంచేశారని అన్నారు.

అట్టి పరిష్కారం సాధ్యంకానిపక్షంలో ఇజ్రాయెల్ ఆక్రమణలోవున్న అరబ్‌టూరాన్ని ప్రతి అంగుళం తిరిగి ఆక్రమించుకొనడానికి బలప్రయోగానికి వెనుదీయబోమని నాసర్ చెప్పారు.

పశ్చిమ ఆసియా సంక్షోభం పరిష్కారానికి అరబ్ రిపబ్లిక్ ప్రతిపాదనలను విదేశాంగ మంత్రి రియాద్ జనరల్ అసెంబ్లీలో వివరించిన తర్వాత నాసర్ ఇక్కడ ప్రసంగించారు.



నిర్ణీత పథకాలకు విదేశీ సహాయం

మన ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధికి తోడ్పడదని శ్రీ వెంకట్రామన్ ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 11—

విదేశాలు నిర్ణీతమైన పథకాలకు అందజేస్తున్న సహాయం మన ఆర్థిక వ్యవస్థ మెరుగుపడడానికి ఉపయోగపడదని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ నేడిక్కడ చెప్పారు.

కాశ్మీర్ సమస్యకు పరిష్కార మార్గం

సత్వరమే కనుగొనాలని షేక్ అబ్దుల్లా అభ్యర్థన

శ్రీనగర్, అక్టోబర్ 11— కాశ్మీర్ సమస్య అపరిష్కృతంగా వుండడంవల్ల ప్రజలు పెక్కు బాధలకు గురి అవుతున్నారని, ఇండో-పాక్ సంబంధాలు దెబ్బతిన్నవని, అందువల్ల ఆ సమస్యకు త్వరగా పరిష్కారం కనుగొనాలని షేక్ అబ్దుల్లా నేడు విజ్ఞప్తి చేశారు.

ఆయన నేడిక్కడ కాశ్మీర్ ప్రజా సదస్సులో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు. అయితే విన్న ఈ సభను ప్రారంభిస్తూ శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చేసిన ప్రసంగాన్ని గురించి వ్రస్తావించలేదు.

ఇండియా, పాకిస్తాన్ ప్రతినిధులు కలుసుకొని కాశ్మీర్ సమస్యను గురించి అరమరికలు లేకుండా చర్చలు జరపాలని ఆయన కోరారు.

వారు పెక్కు ప్రత్యామ్నాయమార్గాలను పరిశీలించి, తమకు స్వయంనిర్ణయాధికారం హక్కు నిచ్చాలన్న ప్రజల కోర్కెలకు అనుగుణంగా పరిష్కారం కనుగొనాలని అబ్దుల్లా సూచించారు.

ఈవద్దతులపై ఉభయదేశాల ప్రతినిధుల సమావేశానికి జరిగిన కృషి ఫలించలేదని భారతీయ నాయకులు ఇటీవలచేసిన కొన్ని ప్రకటనలవల్ల పరిస్థితి మరింత అధ్వాన్నమైనదని ఆయన విమర్శించారు.

దిగుమతులకు ప్రత్యామ్నాయ పద్ధతులను కనుగొనడంపై భారత వాణిజ్య, పరిశ్రమల మంత్రులు సమావేశాలు ఏర్పాటు చేసిన రెండు రోజుల గోష్ఠికి ప్రారంభోత్సవం చేస్తూ మన పారిశ్రామిక ఉత్పత్తి పెంపుదలకు తోడ్పడేవిధంగా ముడివస్తువులు, విడిభాగాలు, తదితర వస్తువుల దిగుమతికి అనుగుణంగా విదేశీ సహాయం పుండాలని ఆయన సూచించారు.

అయితే మనకు సహాయం చేస్తున్న దేశాలు ఈ రకమైన సహాయాన్ని అందచేయడానికి సిద్ధంగా లేవని ఆయనచెప్పారు.

చతుర్థ ప్రణాళికాకాలంలో దిగుమతి చేసుకోవలసిన వస్తువులను గురించి వివరిస్తూ పెట్రోలియం. ఉక్కు, ఎరువులు, న్యూస్‌ప్రింట్ వంటి ముడివస్తువుల దిగుమతికి 7700 కోట్ల రూపాయలు అవసరమని అన్నారు.

యంత్రాల దిగుమతి బాగా తగ్గగలదని. చతుర్థ ప్రణాళికలో ఇందుకు 1300 కోట్ల రూపాయలు చాలునని ఆయన అన్నారు.

1965-66లో 775 కోట్ల విలువగల యంత్రసామగ్రిని దిగుమతి చేసుకొనగా దేశంలో పారిశ్రామిక ఉత్పత్తి శక్తి పెరగడంవల్ల 1967-68కో యంత్రాల దిగుమతికి 498 కోట్లు మాత్రమే సరిపోయినదని ఆయన అన్నారు.

దిగుమతులకు ప్రత్యామ్నాయం కనుగొనడం అభివృద్ధిచెందుతున్న వ్యవస్థలో అత్యంత ప్రధానమైనదని శ్రీ వెంకట్రామన్ చెప్పారు.

విదేశ సహాయంపై ఆధారపడిదాన్ని చతుర్థ ప్రణాళికలో నాటికి 50 వంతులు తగ్గించుకొనాలని డాక్టరు వెంకట్రామన్ అన్నారు

ఈ మొత్తాన్ని ఎగుమతులను అభివృద్ధి చేయడం ద్వారాను, దిగుమతులను తగ్గించడం ద్వారాను సమకూర్చుకొనాలని ఆయన సూచించారు.

శ్రీ కుమార మంగళం బాగ్దాద్ పయనం

ఇరాక్‌లో ఆరురోజులు పర్యటించే నిమిత్తం

న్యూఢిల్లీ, అక్టోబర్ 11—భారత సర్వసేనాని జనరల్ పి.పి. కుమారమంగళం నేటి ఉదయం ఇక్కడ నుంచి ఢిల్లీ వెళ్లారు. ఆయన అక్కడనుంచి ఇరాక్‌లో ఆరు రోజులు పర్యటించే నిమిత్తం బాగ్దాద్ వెళతారు.

బ్రిగేడియర్ డి కె. బందోద్కార్, లెఫ్టినెంట్ కర్నల్ వంద్ర శ్రీ కుమారమంగళం వెంట వెళ్ళారు.

పాలం విమానాశ్రయం వద్ద జనరల్ కుమారమంగళంకు ఇరాన్ రాయబారి హసన్ అల్వాదుజైలి వీడ్కోలు ఇచ్చారు.

కోరటి గ్రామంలో ఇంటిపై దుండగుల సాయుధ దాడి

హైదరాబాదు, అక్టోబరు 11— రెండు వందలమంది కలిసివోసు, బరిసెలతోను ఇటీవల కడపజిల్లా కొరటిగ్రామంలో లచాకి నరసింహారెడ్డిపై దాడి జరిపినట్టు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారంవలన తెలుస్తున్నది.

దాడి జరిపిన ముగ్గురు వ్యక్తులు, గారికొక తుపాకి ప్రేల్చినట్టు, ఇంట్లోకి బాంబుదిద్వంసం చేశారని, ఎకరాలను గుడ్లలను దోచుకొని పోయారని తెలుస్తున్నది

దివస్థానం టాయిలెట్లు నిర్మించే విషయంపై తీర్పుదిన తగాదా ఈ సంఘటనకు కారణమని తెలుస్తున్నది

ప్రభుత్వ డాక్టర్ల ప్రైవేట్ ప్రాక్టీస్

ప్రభుత్వ ప్రతినిధి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 11—ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేటు వైద్యం చేయకూడదనే నిషేధం వచ్చే నవంబరు 1 వ తేదీ నుంచి అమలులోనికి వచ్చినప్పటికి, అత్యవసర కేసులలో ప్రైవేటు కన్సల్టేషన్‌కు అనుమతి యివ్వబడవచ్చునని తెలుస్తున్నది.

అటువంటి అత్యవసర కేసుల విషయంలో స్పెషలిస్టు అయితే ఐదువుయి రూపాయలు, మామూలు డాక్టరు అయితే 20 రూపాయలు ఫీజు వసూలు చేయవచ్చు.

ధనం చెల్లించవలసిన వైద్యశాలలో అయితే స్పెషలిస్టు అయితే కన్సల్టేషనుకు ఎదిహేను రూపాయలు, ఇతరడాక్టర్లకు పది రూపాయలు వసూలు చేస్తారు. ఆ తరువాత జరిగే కన్సల్టేషన్‌లకు అయిదు రూపాయల చొప్పున వసూలు చేస్తారు.

ఆ విధంగా వసూలుచేసిన మొత్తాలలో 20 నుంచి 25 శాతం వరకు డాక్టర్లకు చెల్లిస్తారు. మిగిలినది ప్రభుత్వానికి జమకడతారు.

ఫీజుల రేటు విషయంలో ప్రభుత్వం యింతవరకు ఒక నిర్ణయం తీసుకోనప్పటికి యీ ప్రతిపాదనలన్నీ ప్రభుత్వ తీవ్ర పరిశీలనలో ఉన్నట్టు నమ్మకంగా తెలుస్తున్నది.

ధనం చెల్లించవలసిన ఆస్పత్రులను ప్రతి శాఖల ఆస్పత్రికి, జిల్లా కేంద్ర ఆస్పత్రికి, కొద్ది తాలూకా కేంద్ర ఆస్పత్రులకు మాత్రం ప్రారంభించాలని ప్రభుత్వం తలపెట్టింది. ధనం చెల్లించవలసిన ఆస్పత్రులను ఇంకానమోకంప్రారంభిస్తూఉంటుందని ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు

ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేటు ప్రాక్టీసు చేయకుండా నవంబరు 1 వ తేదీ నుంచి నిషేధించాలన్న ప్రభుత్వ నిర్ణయంలో మార్పు ఏమీ లేదని ఆ ప్రతినిధి తెలియజేశారు. ఇప్పటికే అనేక సందేహాలు ఉన్నవి,కాని ప్రైవేట్ కన్సల్టేషన్ చేసుకొనడానికి డాక్టర్లు ఇంతవరకు అనుమతి తీసుకోలేదని ఆ ప్రతినిధి వివరించారు.

ఉస్మానియాలో విద్యార్థులపై హింసాకాండ

గుర్తు తెలియని ముఠావారిచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 11— పాత విద్యార్థులని చెప్పబడుతున్న ఒక ముఠా యూనివర్సిటీ ఆవరణలో బి. ఏ. క్లాసు విద్యార్థి లిదువురిని ఈ మధ్యాహ్నం అతి తీవ్రంగా కొట్టారు.

ముఠావారు ఒక టాక్సీలో వచ్చి కేపిటీయా సమీపంలో నిలబడి వున్న నరసింహారెడ్డి సూరదాసు రెడ్డి అనే విద్యార్థులను కొట్టారు.

ముఠా వారు టాక్సీలో నుంచి మిదుపుల విద్యార్థులపై బండి కొట్టి తిరిగి టాక్సీలో వెళ్ళిపోయారు.

తీవ్రమైన గాయాలు తగిలిన శ్రీ సూరదాస్‌రెడ్డిని గాంధి ఆస్పత్రిలో చేర్చారు. నరసింహారెడ్డికి కొద్దిపాటి గాయాలు తగిలాయి.

విద్యార్థులలోని రెండు వర్గాల మధ్య వారంరోజుల నుంచి ఘర్షణలు జరుగుతున్నాయని యూనివర్సిటీ అధికారులు పోలీసుల సహాయం కోరారు.

ఉస్మానియా విద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రతిలాల్ జైనన్‌ను గత బుధవారం రాత్రి ఒక హోటల్ నుంచి తీసుకువెళ్ళి ఉస్మాన్‌పేట్ వద్ద దారుణంగా కొట్టినట్టు తెలుస్తున్నది

వరదల బీభత్సం

పశ్చిమ బెంగాల్ ప్రజలకు సహాయం

ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ హామీ

సిలిగురి, అక్టోబర్ 10—

వరదల బీభత్సానికి గురైన ఉత్తర బెంగాల్‌లో ప్రజలకు, ప్రభుత్వానికి అవసరమైన సహాయాన్ని కేంద్రం యివ్వగలదని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు హామీ నిచ్చారు

రహదారులు పునరుద్ధరణకు, ప్రజల పునరావాసానికి అవసరమైన సహాయం లభించగలదని ఉప ప్రధాని హామీనిచ్చారు.

శ్రీ దేశాయ్, పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీరతో కలసి విమానంలో కాలింపాంగ్, జల్పాయిగురి, ఇతర ప్రాంతాలలో వరద బీభత్సాన్ని చూశారు.

జల్పాయిగురి,కాలింపాంగ్ ప్రాంతంలో ఉపప్రధాని స్వయంగా వరద బాధితులను కలుసుకొని వారి సాధకబాధకాలను గురించి విచారించారు.

జల్పాయిగురిలో సహాయక చర్యలను అత్యవసర ప్రాతిపదికపై నిర్వహించాలని, మృతదేహాలను, శిథిలాలను సత్వరం తొలగించాలని ఉపప్రధాని అన్నారు.

వరద మేటలను తొలగించి, మంచి నీటి సదుపాయాన్ని విద్యుచ్ఛక్తి సప్లయిని పునరుద్ధరించాలని ఉప ప్రధాని సూచించారు.

వరదలకు కొట్టుకు పోయిన రోడ్లు వంతెనల నిర్మాణం పెద్ద సమస్య అని, ఇందుకు కొన్ని నెలలు పట్టవచ్చునని శ్రీ మురారి దేశాయ్ అన్నారు.

గోకవరంలో ప్రయివేటు ఆసుపత్రికి ప్రారంభోత్సవం

కోరుకొండ, అక్టోబరు 11— గోకవరంలో ఇటీవల సుప్రీంకోర్టు జడ్జి కీర్తిశేషులు శ్రీ ఏ. సత్యనారాయణరాజు కుమారుడు డాక్టరు కృష్ణం రాజు తమ తండ్రి పేర శ్రీ సత్యనారాయణ మెమోరియల్ నర్సింగు హోమును ప్రారంభించారు. మాజీ కేంద్ర డిప్యూటీ మంత్రి కల్నల్ శ్రీ డి. ఎస్. రాజు దానికి ప్రారంభోత్సవం చేశారు.

సరిలో విడదవోలు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టరు బి. వి. ఎల్, ఎస్. రాజు, శ్రీ టి. వి. రత్నాజీరావు, శ్రీ ఎస్. బయ్యన్నశాస్త్రి ప్రభృతులు ఉపన్యసించారు

ఈ ఉత్సవానికి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. టి. రాజు ప్రభృతులు హాజరయారు.

మరొక నర్సింగ్ హోం

గోకవరంలోనే డాక్టరు శ్రీ జి. వెంకటేశ్వరరావు శ్రీ సీతారామ నర్సింగ్ హోంను ప్రారంభించారు. కాకినాడ శ్రీ రంగరాయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు షణ్ముకేశ్వరరావు దానికి ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ వి. లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. శ్రీ గాదె రామయ్య స్వాగతం పలికారు. శ్రీయుతులు టి. వి. రత్నాజీరావు, డాక్టరు కృష్ణంరాజు, ఏ. సీతారామ భార్గవ, బాయనపల్లి పురుషోత్తమరావు, ములగాడ సూర్యనారాయణమూర్తి ప్రభృతులు ఉపన్యసించారు.

భూ సంస్కరణల చిటువల్ల సన్నకారు రైతులకు ఇబ్బందులు కలుగకుండా నివారించడానికి వీలుగా తగు మార్పులు చేయాలని కేరళ కాంగ్రెసు ప్రతినిధులపట్ల రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్టు కొట్టాయం వార్త.

రోజుకు నాల్గు హెక్టార్లలో చెరకు నాటే యంత్రం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10 — రోజుకు నాలుగు హెక్టార్ల భూమిలో చెరకును నాటగల "షుగర్ కేన్ ప్లాంటర్" అనే యంత్రాన్ని లక్నోలోని భారత చెరకు పరిశోధన సంస్థకు చెందిన వ్యవసాయ ఇంజినీరింగ్ విభాగంవారు తయారు చేశారు. ఇది ట్రాక్టర్ సహాయంతో పనిచేస్తుంది.

ట్రాక్టర్ వెనుక భాగానికి దీన్ని అమర్చుతారు. ఇది చెరకు మొక్కలను వేయడం, ఎరువులను చేయడం, కుదుళ్ళు చేయడం వంటి పనులకు పనికివస్తుంది

పోలీస్ కాన్‌స్టేబుల్ ఆత్మహత్య

కొట్టాయం సమీపంలో దుర్ఘటన

కొట్టాయం, అక్టోబరు 10—ఇక్కడకు ఇరవై మైళ్ళ దూరంలో ఉన్న పొంకున్నం లోని నేబ్ డ్రైవర్‌వద్ద గార్డు డ్యూటీలో ఉన్న పోలీసు కాన్‌స్టేబుల్ నేటి తెల్లవారుజామున తన వద్దనున్న లైసెన్సు తుపాకితో కాల్చుకొని చనిపోయినట్టు నేటి సాయంత్రం యిక్కడ పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

సెలవు అనంతరం 33 సంవత్సరాల వయస్సుగల ఆ కాన్‌స్టేబుల్ తిరిగి డ్యూటీలో గత సోమవారంనాడు చేరినట్టు చెప్పబడుతున్నది. కుటుంబ యిబ్బందులు ఆత్మహత్యకు కారణమని చెప్పబడుతున్నది.

విద్యుత్ కార్మికుని విచ్ఛిన్న చర్య

హుగ్లీ జిల్లాలో పట్టుబడిన వైనం

కలకత్తా, అక్టోబర్— 10— సమ్మె చేస్తున్న ఎస్టేట్ బెంగాల్ విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికుడొకరు ప్రదాన ట్రాన్స్‌మిషన్ లైనును నేడు తెగగొడుతూ ఉండగా ఎట్టకున్నట్టు అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు

కలకత్తా ప్రాంతానికి విద్యుత్ సరఫరా చేసే లైనును అది బండెల్ — హౌరా మధ్య హుగ్లీ జిల్లాలోని సింగూర్ వద్ద 132 కిలోవాట్ల టవర్‌ను ఎడగొట్టడానికి టవర్ రెండు కాళ్ళు తెగగొట్టినట్టు, అయితే సమయంలో కనిపెట్టడం మూలంగా ఆ టవర్ పడిపోకుండా కాపాడబడిందని, వెంటనే దానిని బాగుచేయడానికి ఏర్పాటు చేసినట్టు ఆ ప్రతినిధి తెలియజేశారు.

బోర్డు ఉద్యోగులలో కొంత మంది సమ్మె ప్రారంభించి నేటికి 22 రోజులు అయింది

మైసూరు రోడ్డు రవాణా సంస్థ 1967-68లో మునెన్నడు లేనంతగా 180 లక్షల రూపాయల లాభాన్ని గడించినట్టు బెంగుళూరు వార్త.

విషప్రయోగంవల్ల కుటుంబంలో అయిదుగురి మృతి

సేలం జిల్లాలో దుర్ఘటన

సేలం, అక్టోబరు 10— విషం కలిపిన కాఫీ త్రాగడం మూలంగా సేలం జిల్లాలోని ఎడప్పాడి సమీప గ్రామంలో ఒక కుటుంబంలోని అయిదుగురు సభ్యులు గత మంగళవారం రాత్రి చనిపోయారు.

పెళ్ళి అయిన తన కుమార్తె విడిది. భర్తలను విడిచిపెట్టి పుట్టింటిలో వుండడం వలన విసుగుపుట్టిన సింధాయి అనే ఆమె గతమంగళవారం రాత్రి కాఫీలో విషంకలిపి యిద్దరు కుమార్తెలకు యిచ్చిందని వదహారు సంవత్సరాల కుమారుడికి, రెండు సంవత్సరాల మనుమడికి కూడా ఆ కాఫీ యిచ్చి తరువాత ఆమె త్రాగినట్టు అందుమూలంగా మొత్తం అయిదుగురు చనిపోయినట్టు ఇక్కడకు అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

శ్రీమతి సింధాయి భర్త ఆ సమయంలో ఇంట్లోలేడని చెప్పబడుతున్నది.

పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

విశాఖలో జలాంతర్గాముల నిర్మాణం

బి. ఎస్. ఎస్. మైసూరు, అక్టోబరు10— విశాఖపట్నం నౌకాదళం డాక్‌యార్డు నిర్మాణం పూర్తి అయినప్పుడు యిద్దరు నౌకలతోపాటు జలాంతర్గాములను కూడా నిర్మించడం సాధ్యపడగలదని అడ్మిరల్ ఎ కె. చటర్జీ వెల్లడించారు.

బొంబాయిలో మజగాన్ డాక్ యార్డు కంటె విశాఖపట్నం డాక్ యార్డు పెద్దదని, అన్నిరకాల నౌకల మరమత్తుకు అక్కడ అవకాశం పుండగలదని ఆయన అన్నారు.

ఇండో-జి.డి.ఆర్. మైత్రీ సంఘం

విజయవాడ శాఖ ఏర్పాటు

విజయవాడ, అక్టోబర్ 10— తూర్పు జర్మనీ జాతీయ దినోత్సవం సందర్భంగా ఇక్కడ మొన్న ఏడవ తేదీన జరిగిన సమావేశంలో ఇండో-జి. డి. ఆర్. మైత్రిసంఘం ఏర్పడింది.

స్థానిక మండలికి ఈ దిగువ కార్యవర్గం ఎన్నికయ్యారు.

శ్రీ కె. వి. ఎస్. వి. ప్రసాదరావు (అధ్యక్షులు) శ్రీ కె. శ్రీరామమూర్తి, డాక్టరు పి. శేషగిరిరావు, శ్రీమతి వి. కోటేశ్వరమ్మ (ఉపాధ్యక్షులు). శ్రీ కె. రామకృష్ణ (ప్రధాన కార్యదర్శి) శ్రీ జి. ఉపేంద్రబాబు, శ్రీ వి. బి. జి తిలక్, అబ్దుల్‌రహమాన్ (కార్యదర్శులు)గా ఎన్నికయ్యారు.

శ్రీ హుగంటి శ్రీ రాములు కోశాధికారిగాను, శ్రీయుతులు వి. రత్నారావు, ఎం. వెంకటేశ్వరరావు, టి. మధుసూదనరావు, కె. పుల్లయ్య కార్యవర్గం సభ్యులుగాను ఎన్నికయ్యారు.

తిరువేంద్రంలోను, దాని సమీప గ్రామ ప్రాంతాలలోను చాలా ప్రబలంగా వ్యాపించింది.

రక్షణ సన్నద్ధత

విదేశీ సహాయం లేనంతమాత్రాన దెబ్బతినబోదని శ్రీ స్వర్ణసింగ్ వివరణ

పూనా, అక్టోబర్ 10—

ఇతరులు సహాయం చేయడానికి సుముఖతను ప్రదర్శించకపోయిన కారణంగా దేశరక్షణ సన్నద్ధత దెబ్బతినడాన్ని అనుమతించబోమని రక్షణమంత్రి సర్దార్ స్వర్ణ సింగ్ నేడు హెచ్చరించారు.

మిలిటరీ ఇంజినీర్స్ కళాశాల రజతోత్సవాలకు కేంద్ర రక్షణ మంత్రి నేడు ప్రారంభోత్సవం చేస్తూ "నగదు చెల్లించి సప్లయికి విదేశాల నుంచి ఆధునిక ఎరికరాలను, సాంకేతిక సంపత్తిని పొందడం దుర్లభంకాగల దశ వస్తుందని హెచ్చరించారు.

త్వరితగతిన మారుతున్న రాజకీయ సాంకేతిక స్థితి గమనించి దృష్ట్యా మిలిటరీ ఇంజినీరు దేశంలో లభించే వనరులను ఎరికోధన సదుపాయాలను సద్వినియోగపరచుకొనాలని ఆయన సూచించారు.

ఇండియా పంటి పెద్ద దేశం, అపారమైన జనశక్తి సంపదతో రక్షణ విషయంలో బలోపేతంకాగలదని ప్రపంచం భావిస్తున్నదని ఆయన అన్నారు.

"మన పట్ల కొంత అసూయకూడా కనబడడం జరుగుతున్నదని అనడానికి నేను ఆశ్చర్యపడడం లేదు" అని ఆయన అన్నారు

దాని ఫలితంగా ప్రస్తుతంవున్న భారానికి తోడు రక్షణ విషయంలో మరింత భారం దేశంపై పడుతున్నదని అన్నారు.

దేశం ఏకాకిగా వుండాలని తాను అనడం లేదని, అయితే ఇతరులు సహాయం చేయనంత మాత్రాన దేశరక్షణ సన్నద్ధత దెబ్బతినబోనీయమని ఆయన హెచ్చరించారు

శ్రీ మురార్జీదేశాయ్ జీపుపై బురద

జాల్పాయ్‌గురి ప్రజల ఆగ్రహం

జాల్పాయిగురి, అక్టోబర్ 10— క్షేత్ర దర్శనానికి గురై ఆదివారోజులు అయినప్పటికి, మంచినీరు, విద్యుచ్ఛక్తి లేకుండా వున్న, పట్టణ ప్రజల ఆగ్రహాన్ని ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నేడు యిక్కడ ఎదుర్కొనవలసివచ్చింది.

కాలిపాంగ్ నుంచి నేటి మధ్యాహ్నం హెలికాప్టరో యిక్కడకు వచ్చిన శ్రీ దేశాయ్ జీపులో ఎట్టణంలోకి వచ్చారు. అక్టోబరు అయినప్పటికీ తెల్లవారుజామున టీయున్నానది పొంగి పట్టణాన్ని వరద ముంపుకు గురిచేయడం మూలంగా చనిపోయిన వేలాది ఎనుపుల కళేబరాలతో పట్టణమంతా దీభత్సంగా ఉండి,కంపుకొడుతున్నది.

కొంత మంది ప్రజలు జీపుపైన బురద చల్లారు. అధికారులను విమర్శించారు.

శ్రీ మురార్జీ ప్రజలను కొంత వరకు, మామూలు పరిస్థితులు ఏర్పడడానికి ప్రభుత్వం తన శక్తి కొలది కృషి చేస్తుందని హామీ యిచ్చారు. ప్రతి దానికి అధికారులను విమర్శించే బదులు మామూలు పరిస్థితి ఏర్పరచడానికి, పునరావాస సౌకర్యం కలిగించడానికి తోడ్పడవలసిందని కోరారు.

సహాయక కార్యక్రమాల నిర్వహణకు ఎక్కువమంది సైనికులను జిలాకు ఎంపించాలని ప్రజలు కోరారు

పశ్చిమ బెంగాల్ మధ్యంతర ఎన్నికలు

వాయిదా వేయాలని పది రాజకీయ పక్షాల అభ్యర్థన

కలకత్తా, అక్టోబర్ 10— జనసంఘం, ప్రజాసోషలిస్టుపార్టీ, స్వతంత్ర, భారతీయ క్రాంతిదళ్‌తోపాటు ఎది రాజకీయ పక్షాలు నేడు పశ్చిమ బెంగాల్ మధ్యంతర ఎన్నికలను వాయిదా వేయాలని సూచించారు.

ఈ పార్టీల ప్రతినిధులు నేడు చీఫ్ ఎలెక్షన్ కమిషనర్‌ను కలుసుకొని మధ్యంతర ఎన్నికలను వాయిదా వేయాలని సూచించారు.

మొత్తం 45 నియోజక వర్గాలు వరదలకు గురైనవని, ఆ ప్రాంతంలో వచ్చే నెలలో ఎన్నికలు జరపడం సాధ్యపడదని, అందుచేత మధ్యంతర ఎన్నికలను ఫిబ్రవరికి వాయిదా వేయాలని సూచించడం జరిగినట్టు చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సేన్ వర్మ తెలిపారు.

రేపు గవర్నరు ఏర్పాటుతో తాను చర్చలు జరపగలనని ఆయన అన్నారు.

కేంద్రోద్యోగుల నాయకుల నిరసన దీక్ష

నేటి నుంచి ఢిల్లీలో ప్రారంభం

న్యూఢిల్లీ, అక్టోబరు 10— కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల ప్రముఖ నాయకులు నలుగురు, సిమ్లాలో పార్లమెంటు ఉద్యోగులపై నిర్బంధ చర్యలను ప్రభుత్వం ఉపసంహరించి జైళ్ళలోనుంచి నేటి నుంచి ఇక్కడి విరవధిక నిరసన దీక్ష ప్రారంభించబోతున్నారు.

నిరసన దీక్షలో పార్లమెంటు నాయకులు, శ్రీ ఎస్ మధుసూదన్, శ్రీ టి.ఎం ఎకాస్ గుప్తా, శ్రీ జె పి చౌదరి, శ్రీ కె జి శ్రీవాస్తవ,

నేడిక్కడ జరిగిన సంయుక్త కార్యాచరణ సమితి సమావేశంలో ఈ నిర్ణయం చేశారు.

దేశవ్యాప్తంగా వారం రోజులపాటు నిర్బంధ వ్యతిరేక ఆందోళనను ప్రారంభించాలని సంయుక్త కార్యాచరణ సమితి చేసిన నిర్ణయానికి ఇది ప్రారంభం.

విజయవాడలో వాల సుధురా

విజయవాడ, అక్టోబరు 10— పట్టణంలోని మరికొన్ని ప్రాంతాలలో పాలసుధరా ఎక్కువ చేయాలని లక్ష్యంలో మరి అరు పాలసుధరా కేంద్రాలను ప్రారంభించినట్టు అసిస్టెంట్ మిల్క్ కమిషనర్ నేడు తెలిపుజేశారు. త్వరలో మరికొన్ని ప్రారంభిస్తారు.

ఈ క్రింది కేంద్రాలలో నెయ్యి అన్ని రోజులలోను ఉదయం 9.30 నుంచి 11.30 గంటలవరకు అమ్మబడుతుందని కూడా ఆయన తెలియజేశారు

సూర్యాపేటలోని కార్యాలయం వద్ద, కొత్తగుప్త బి-21, సత్యనారాయణపురం బి-4, గాంధీనగరం బి-1 లబ్బీపేట - ఎనుపుల ఆస్పత్రివద్ద

సిక్కిం, భూటాన్‌లలో భారీవర్షాల వలన అపార నష్టం

—నాలుగువందల మంది మృతి

గాంగ్టక్, అక్టోబర్ 10— భూటాన్ రాజధానిలో మొన్నటి భారీ వర్షాల ఫలితంగా కనీసం రెండు వందలమంది మరణించడమో, జాడతెలియక పోవడమో, గాయపడడమో జరిగిందని అంచనా.

సిక్కింలోకూడా దాదాపు ఇదే పరిస్థితి వున్నది. సంగ్లీ జిల్లాలోనే 50 మంది మరణించారు.

వందలాది విలాస యాత్రికులను హెలికాప్టర్ల ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు

సిక్కింకు విమానం ద్వారా ఆహార పదార్థాలను వరదలకు గురైన ప్రాంతాలలో సరఫరా చేస్తున్నారు.

బెంగాల్ మధ్యంతర ఎన్నికలు

ఫిబ్రవరిలో జరపాలని ఉపప్రధాని అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10— యు. పి, బీహార్‌లలోపాటు పశ్చిమ బెంగాల్‌లో కూడా మధ్యంతర ఎన్నికలను వచ్చే ఫిబ్రవరిలో జరపాలని తాను ముందు నుంచి అభిప్రాయపడుతున్నట్టు ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ తెలిపారు.

ఈ విషయం చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ నిర్ణయించాలని కూడా ఆయన అన్నారు.

నిజాం ఆస్తుల విక్రయం

హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 10— ఎస్టేట్ సుంకం చెల్లింపుకు స్థానీయ నిజాంకు చెందిన ఆస్తులను మాత్రమే విక్రయించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఎ. నాంపల్లిరావు నేడు నిజాం చీఫ్ సెక్రటరీ జహీర్ అహమ్మద్‌ను ఆదేశించారు.

నిజాం ఆస్తిపాస్తులను విక్రయించరాదని కింద కోర్టుయిచ్చిన ఇంజెంక్షన్‌ను తొలగించాలని జహీర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

ప్రస్తుత నిజాం తండ్రి మీర్ అస్సాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై కింది కోర్టు ఇంజంక్షన్ యిచ్చింది.

కువైట్ వాణిజ్య నౌకకు ప్రమాదం

కొచ్చిన్ రేవుకు పదిహేను మైళ్ళ దూరంలో మునక

కొచ్చిన్, అక్టోబరు 10— ఆరు వందల టన్నుల బరువుగల కలపను తీసుకువెళ్తున్న పదిహేను వందల టన్నుల కువైట్ వాణిజ్య నౌక "ఎస్. ఎస్. సహ" తిరువేంద్రం కోస్తాకు పదిహేనుమైళ్ళ దూరంలో అరేబియన్ సముద్రంలో నేటి ఉదయం మునిగిపోయినట్టు కొచ్చిన్ రేవు అధికారులు తెలియజేశారు.

ఆ నౌక సింగపూర్‌నుంచి బస్రా వెళ్తున్నది.

నౌకా సిబ్బంది మొత్తం, కెప్టెన్‌తోసహా 19 మందిని "ఎస్. ఎస. రాజస్థాన్" నౌక రక్షించి కొచ్చిన్ రేవుకు చేర్చినట్టు అధికారులు తెలియజేశారు.

నౌకలకి నీరు రావడం మూలంగా ఇంజన్లు చెడిపోయి ఈ ప్రమాదం జరిగినట్టు రేవు అధికారులు తెలియజేశారు.

ఆ సమయంలో ఆ ప్రాంతంలో ప్రయాణిస్తున్న "రాజస్థాన్" నౌక ఆ నౌకా సిబ్బందిని రక్షించింది.

కమ్యూనిస్టు చైనా ఆక్రమణకు యత్నం

ప్రెసిడెంట్ చాంకైషేక్ ఉద్బోధ

తైపే, అక్టోబరు 10 — చైనా తిరిగి స్వాధీనం చేసుకొనడానికి తైవాన్ ప్రజలు, సైనికులు తమ ఎదుట్నాలను ద్విగుణీకృతం చేయాలని ప్రెసిడెంట్ చాంకైషేక్ నేడు కోరారు

రెండు లక్షల మంది పార్లమెంటు జాతీయ దినోత్సవ సభలో ప్రసంగిస్తూ ఆయన పై విషయం చెప్పారు.

సుమారు మూడు వేల పాపులాలను, అయిదు వేల గాలిగుమ్మటాలను ఒకేసారి ఎగురవేశారు.

సెప్టెంబర్ 19 సమ్మె సందర్భంలో అక్టోబర్ ఎనిమిదవ తేదీన 31 మంది కేంద్ర ప్రభుత్వోద్యోగులను సస్పెండ్ చేసినట్టు తిరువేంద్రం వార్త

వియత్నాం తీరాలపై బాంబుదాడి

ఉత్తర వియత్నాం ఆరోపణ

హనోయి, అక్టోబర్ 10— ఉత్తర వియత్నాం తీరాలపై అమెరికా విమానాలు బాంబులు వేశాయని ఉత్తర వియత్నాం ఆరోపించింది.

ఉత్తర వియత్నాం తీరాలపై అమెరికా విమానాలు బాంబులు వేశాయని ఆరోపించడం ఇదే మొదటిసారి.

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

25 - 10 - 68

దీపావళి ప్రత్యేక సంచిక

80 పేజీలు 50 పైసలు

— ఇందులో —

జాతక కథ	—	శ్రీ శంకరగిరి గిరిజాశంకరం
దిబ్బ పుట్టుక	—	శ్రీ కొడవటిగంటి కుటుంబరావు
మూగపిల్ల	—	శ్రీ పిడిపోల్ల సుబ్బరామయ్య
పులి జూదం	—	శ్రీ ఆరవిల్లు
నీడలెలివారు	—	శ్రీ సింగరాజు రామచంద్రమూర్తి
ఏకతార	—	శ్రీ వాడ్రేవు పతంజలి
జీవితం - ఒక అప్రీసెంటు-తెమ్మెర	—	శ్రీ పన్యాల రంగనాథరావు
వానలో వాళ్ళిద్దరూ	—	శ్రీ కె. వివేకానందమూర్తి

ముందుగా మీ కా

చిత్తూరుజిల్లాలో సమితుల స్థాయి కాంగ్రెసు అధ్యక్షుల ఎన్నిక

కాళహస్తి, అక్టోబరు 11— చిత్తూరు జిల్లా కాంగ్రెసు ఎన్నికల నిర్వహణాధికారి, శాసనసభ్యులు శ్రీ కె. విజయనరసింహరాజు సమితి స్థాయి ఎన్నికలను ఏకగ్రీవంగా జరిపి, అధ్యక్షుల వివరాలను ఈ కింది విధంగా తెలియచేశారు:

చిత్తూరు సమితి: శ్రీ ఎం. జానకిరామిరెడ్డి, పంగారుపాళెం: శ్రీ పి. బాలప్ప, గంగాధర నెల్లూరు: శ్రీ మహమ్మద్ మోహిది, పలమనేరు: శ్రీ జె. నరసింహారెడ్డి, కుప్పం: శ్రీ ఆర్. సోమరామిరెడ్డి, పుంగనూరు: శ్రీ అబ్దుల్ రహీం, చౌడేపల్లి: శ్రీ కె. పి. పతి, మదనపల్లి: శ్రీ ఆర్. భాస్కరరెడ్డి, తంబళ్ళపల్లె: శ్రీ ఎం. వి. నారాయణరెడ్డి, వాయల్పాడు: శ్రీ పి. ఆదినారాయణరెడ్డి, చినగొటికల్లు శ్రీ బి. వి. వి. భాస్కరరెడ్డి, పులిచర్ల: శ్రీ ఎస్. ఎ. భాషా, చంద్రగిరి: శ్రీ ఎస్. వి. కృష్ణస్వామి, కాళహస్తి: శ్రీ ఎస్. మునిరామానాయుడు, తొట్టంబేడు: శ్రీ మార్కొండరెడ్డి, సత్యవేడు: శ్రీ పి. దుష్యంతరాజు, పిచ్చాటూరు: శ్రీ పి. రామచంద్రారెడ్డి, పుత్తూరు: శ్రీ కె. ఎ. కుమారస్వామి, శ్రీకాళహస్తి నగరం: శ్రీ జి. హనుమంతనాయుడు.

వీరు సమితి కాంగ్రెసు అధ్యక్షులుగా, జిల్లాకాంగ్రెసు సభ్యులుగా ఎన్నికయారు.

సంస్కృత తరగతులు

హైదరాబాద్, అక్టోబర్ 11— స్థానిక అశోకనగర్‌లోని రామకృష్ణ ప్రాచ్య విద్యా సంస్థ శ్రీ రామకృష్ణాశ్రమంవారు ఉచితంగా సంస్కృత తరగతులు నిర్వహించడానికి నిర్ణయించారు.

కృష్ణా పుష్కరాల సందర్భంలో విజయవాడ రైలు వంతెన సమీపంలో ఏర్పాటు చేయబడిన స్నానాల ఘట్టం

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు-ఏలూరు

ఈ క్రింద వివరింపబడిన ఉద్యోగములకు అర్హతగల వారి నుండి మాత్రమే, దరఖాస్తులు పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు వారిచే కోరబడుచున్నవి. దరఖాస్తులు ఈ దిగువ చూపబడిన నమూనా క్రమములో పూర్తిచేసి "పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు కార్యదర్శి, ఏలూరు" చిరునామాకు పంపవలెను. సదరు దరఖాస్తులు జిల్లా పరిషత్తు కార్యాలయమునకు తేదీ 19—10—1968 సాయంకాలము 5 గంటలలోగా చేరవలెను. అ తరువాత చేరునట్టివి నిరాకరింపబడును.

దరఖాస్తు నమూనా

ఉద్యోగము పేరు.....

(1) దరఖాస్తుదారుని పూర్తి పేరు (2) దరఖాస్తుదారుని తండ్రి లేక భర్త పేరు (3) ప్రస్తుత చిరునామా (4) శాశ్వత చిరునామా (5) పుట్టిన స్థలము (6) పుట్టిన తేది (ధృవ పత్రము జతపర్చవలెను) 7 విద్య మరియు సాంకేతిక విద్య అర్హతలు (ధృవపత్రము జత పర్చవలెను) (8) ఇతర యోగ్యతలు (9) పెద్దలు కులము లేక తెగ అయినచో (ధృవపత్రము జత పర్చవలెను) (10) చదివిన 5 సంవత్సరములలో, సంవత్సరము కంటె హెచ్చుకాలము నివసించిన ప్రదేశముల చిరునామాలు (11) లోగడ ఉద్యోగము చేసినయున్న యెడల వాటి వివరములు (12) పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు "జనరల్ ఫండ్సు" కు రు. 5/— జమకట్టిన చాలానా నెంబరు, తేదీ, లేక పోస్టలు ఆర్డరు నెంబరు (13) అభ్యర్థి సంతకము

దరఖాస్తుతో యోగ్యతాపత్రముల నకళ్లు మరియు ధృవపత్రములు, గజెటెడ్ ఆఫీసరు వారిచే ధృవపర్చబడినవి మాత్రమే జతపర్చవలెను.

షెడ్యూలు కులము లేక తెగల వారు తప్ప మిగిలిన దరఖాస్తుదారులు ఒక్కొక్కరు ప్రతి ఒక్క దరఖాస్తునకు రు. 5/— చొప్పున పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు "జనరల్ ఫండ్సు" కు స్టేట్ బ్యాంకులో జమకట్టి చలానాను దరఖాస్తుతో తప్పక జత పర్చవలెను. ఇతర జిల్లాలు వారు పోస్టలు ఆర్డరు రు. 5/— పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు సెక్రటరీ ఏలూరు పేర తీసుకొని దరఖాస్తునకు జత పర్చవలెను. లేనియెడల దరఖాస్తులు నిరాకరింపబడును.

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు మరియు పంచాయతీ సమితుల యాజమాన్యమున గల సంస్థలలో ఈ దిగువ సుదహరించబడిన వివరపట్టికలో చూపబడిన ఉద్యోగములలో శాశ్వతముగా పని చేయుచున్న అభ్యర్థులు అందరు తమ అధికారుల ద్వారా దరఖాస్తులు తప్పక పెట్టుకొనవలెను. లేనియెడల వారి స్థానములో సెలక్టు కాబడిన అభ్యర్థులు నియమింపబడుదురు.

పైన తెలిపిన దరఖాస్తు నమూనాలో లేని; రు. 5/ రుసుము చెల్లించని, సకాలములో చేరని దరఖాస్తులు అంగీకరింపబడవు మరియు అర్హత లేనివారి యొద్ద నుండి వచ్చిన దరఖాస్తులు గుర్తింపబడవు

ఆయా ఉద్యోగములకు ఎదురుగా చూపబడిన తేదీలలో ఆయా అభ్యర్థులను, జిల్లా సెలక్షన్ కమిటీవారిచే యింటర్వ్యూ చేయబడును. అర్హత గల్గి, దరఖాస్తులు సకాలములో పంపిన అభ్యర్థులు మాత్రమే తమ స్వంత ఖర్చుమీద ఆయా తేదీలలో ఉదయం 8 గంటలకు జిల్లా పరిషత్తు ఆఫీసు, ఏలూరులో హాజరుకావలెను. అర్హత లేనివారు వచ్చినను గుర్తింపబడరు. అసలు యోగ్యతా పత్రములు యింటర్వ్యూ సమయమున అధికారులకు చూపవలెను. లేనియెడల గుర్తింపబడరు.

విషయ పట్టిక

నెంబరు	ఉద్యోగము పేరు జీతము స్కేలు	ఖాళీల సంఖ్య	వయస్సు ఎలిమిత 1_7_68 నాటికి	అర్హతలు	ఇంటర్వ్యూ తేదీ
1.	2.	3.	4.	5.	6.
1.	వి. ఏ. వి. యిడి లెక్కలు అసిస్టెంట్సు 130_250	5	18 సం॥ నిండి 55 సం॥ లోపు యుండవలెను.	వి. ఏ. లేక వి. యస్సి. లెక్కలులో మరియు వి. యిడి., ప్రైవింగులో ఉత్తీర్ణులై యుండవలెను.	6_11_68
2.	వి. యస్సి. వి. యిడి. సైన్సు అసిస్టెంట్సు 130_250	25	"	వి. యస్సి. ఫిజిక్సు, కెమిస్ట్రీ, బోటనీ, లేక జ్యాయాలజీలలో మరియు వి. యిడి. ప్రైవింగులో ఉత్తీర్ణులై వుండవలెను.	6_11_68
3.	తెలుగు పండితులు గ్రేడ్ II 100_150	120	18 సం॥ నిండి 55 సం. లోపు యుండవలెను.	1. తెలుగు భాషలో ఓరియంటల్ టైటిల్ లేక విద్వాన్ "డి" టైటిల్ మద్రాసు విశ్వవిద్యాలయం వారిది మరియు పండిట్స్ ట్రైనింగ్ లేక సెకండ్రీ గ్రేడు, లేక హైయర్ గ్రేడు ట్రైనింగు సర్టిఫికెట్ పొందియుండవలెను.	6_11_68
	ట్రైనింగ్ అర్హతలేనివారికి. 100_135	"		2. ఓరియంటల్ టైటిల్ మాత్రమే గలవారికి	
4.	ఉర్దూ మున్షీలు గ్రేడ్ II 100_150	3	"	ఉర్దూలో ఓరియంటల్ టైటిల్ మరియు ఉర్దూ మున్షీ ట్రైనింగ్ లేక సెకండ్రీ గ్రేడు లేక హయ్యరు గ్రేడు ట్రైనింగు సర్టిఫికెట్ పొందియుండవలెను.	7_11_68
5.	ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్సు గ్రేడు II 80_150	6	"	ప్రభుత్వ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్సు సర్టిఫికెట్లు లేదా గ్రేడులో పొందియుండవలెను.	7_11_68
6.	మెడికల్ ఆఫీసరు ఆయుర్వేదము 180_3_0	4	మగవారికి 18 సం. పైన 27 సం॥ లోపు ఆడవారికి మరియు మహమ్మదీయులకు 30 సం. లోపు యుండవలెను.	యం. బి. బి. యస్., జి. సి. ఐ యం. మద్రాసు. జి. సి. ఐ, యం. మరియు డి. యం, యస్. పాసైన సర్టిఫికెట్, మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందియుండవలెను.	7_11_68
7.	మెడికల్ ఆఫీసర్లు అల్లోపతి 220_425	4	"		
8.	మెడికల్ ఆఫీసర్లు హోమియో 180_320	1	"	డి. హెచ్. యం. ప్యాసుఅయిన సర్టిఫికెట్, మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందియుండవలెను.	7_11_68
9.	కాంపౌండర్సు ఆయుర్వేదము 70_100 రెగ్యులర్ డిస్పెన్సరీలలో	4	18 సం॥ పైన 30 సం॥ లోపు యుండవలెను.	ఆయుర్వేదము కాంపౌండర్సు సర్టిఫికెట్ పొందియుండవలెను.	7_11_68
10.	కాంపౌండర్సు అలోపతిక్ 80_130 రెగ్యులర్ రూరల్ డిస్పెన్సరీలలో అయిన 70/ ఫిక్సెడు	4	"	అలోపతిక్ల కాంపౌండర్సు సర్టిఫికెట్ పొందియుండవలెను.	7_11_68
11.	హెల్త్ అసిస్టెంట్సు 80_135	5	"	వేసటనరీ ఇన్‌స్పెక్టరు కోర్సులో ప్యాసైన సర్టిఫికెట్ పొందియుండవలెను.	7_11_68
12.	"ఎ" క్లాసు రూరల్ మెడికల్ ప్రాక్టిషనర్స్ 120/ మాత్రమే నెలకు ఇవ్వబడును.	8	18 సం॥ పైన 60 సం॥ లోపు యుండవలెను.	యం. బి. బి. యస్.; జి. సి. ఐ. యం., యల్. యం. ఎస్; యల్. ఐ. యం. సర్టిఫికెట్లు మరియు రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందియుండవలెను.	7_11_68
13	ట్రాక్టరు డ్రైవర్సు 70_100	6	18 సం॥ పైన 30 సం॥ లోపు యుండవలెను.	ట్రాక్టరు డ్రైవింగ్ హెవీ లైసెన్సు పొందియుండవలెను. ఒక సం॥ అనుభవము యుండవలెను.	7_11_68
14.	బాలవాడీ టీచర్సు 80_150	12	"	సెకండరీ గ్రేడు టీచర్సు ట్రైనింగు సర్టిఫికెట్లు మరియు సర్వీసు మెరిట్సులో ప్రీ బేసిక్ ట్రైనింగు సర్టిఫికెట్లు పొందియుండవలెను.	7_11_68

సరా 1—షెడ్యూల్డు కులము, తెగలవారికి 35 సంవత్సరములలోపు యుండవలెను.

సం. టి. వి. రత్నాకరరావు,
కార్యదర్శి
పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్తు, ఏలూరు.

కొత్త పంచాయతీల ఏర్పాటుకు పథకం

పంచాయతీరాజ్ మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విశాఖపట్టణం, అక్టోబర్ 10—

వెయ్యి రూపాయలు ఆదాయంతో వెయ్యిమంది జనాభాగల ప్రతి గ్రామానికి పంచాయతీ ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నదని రాష్ట్ర పంచాయతిరాజ్ మంత్రి శ్రీ తోట రామస్వామి మొన్న ఇక్కడ అన్నారు.

ఈ ప్రతిపాదన రూపం దాల్చితే వచ్చే సంవత్సరం మే, జూన్ నెలలలో జరుగబోయే పంచాయతీరాజ్ ఎన్నికలకు ముందుగా అనేక కొత్త పంచాయతీలు ఏర్పడతాయని ఆయన అన్నారు.

శ్రీ రామస్వామి ఇక్కడ కొన్ని రోజుల పాటు వుంటారు.

గ్రామ సేవకులను గ్రూప్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా నియమించే పథకం జనవరి నెలాఖరు నుంచి అమలులోకి వస్తుందని, దీని వలన గ్రామసేవకులకు చేతినిండా పని వుండడమే కాక పంచాయతీ పన్నుల వసూళ్ళు, అక్కౌంట్ల నిర్వహణ వంటివి బాగా జరిగేందుకు సహాయకారులు కాగలరని ఆయన పేర్కొన్నారు.

జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితులు తమకు కేటాయించబడిన నిధులను వివిధోద్దేశాలకు సర్టిఫికెట్లను పంపకుండలేవని, అందువలన తిరిగి గ్రాంటులు కూడా మంజూరుకావడం లేదని మంత్రి వివరించారు.

సాయంత్రం జిల్లాపరిషత్ హాలులో జరిగిన అధికారుల సమావేశంలో మాట్లాడుతూ నిధులను వినియోగించినట్లు సర్టిఫికెట్లు పంపనందువలన చెరకు సెస్సువంటి నిధులు మురిగిపోతున్నాయని, ఇకనుంచి కనుక సర్టిఫికెట్లు పంపకపోతే గ్రాంటులు ఏవీ మంజూరుచేయడం జరగదని ఆయన అన్నారు.

అదేవుల్లో చెట్లు నరకకుండా గడ్డిని పెంచుకోనియాలంటూ శ్రీ పాగి సత్యనారాయణ రాజు చేసిన విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో మనుష్య శక్తి పథకాలకు 30 లక్షలు కేటాయించడం జరిగిందని అన్నారు.

శ్రీయుతులు డి. కొండలరావు, రాజయ్య వగైరాలు ప్రస్తావించిన కొన్ని అంశాలపై మంత్రి ప్రస్తావిస్తూ, వందనుంచి రెండు వందల అదిమ జాతి కుటుంబాలకు సరిపడే వెయ్యి లేక రెండు వేల ఎకరాల వైశాల్యం గల అదిమ జాతీయుల కాలనీలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రతిపాదించిందని ఆయన అన్నారు.

కలెక్టర్ శ్రీ పి. శివరామ్ వందన సమర్పణ చేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ మాగంటి అంకినీడు, పరిశోధన విభాగపు డైరెక్టరు శ్రీ నారాయణస్వామి నిన్న సాయంత్రం ఇక్కడకు వచ్చి శ్రీ రామస్వామితో చర్చలు జరిపారు.

ఈ చర్చలకు జిల్లా కలెక్టర్, ప్రధాన అటవీ అధికారి శ్రీ వి. ఎస్. రావు, పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ రామజోగయ్య తదితరులు హాజరైనారు.

కాఫీతోటల పెంపకానికి భూముల కేటాయింపులో ముందుగా విశాఖపట్టణం జిల్లా ప్రజలకే ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, తరువాతనే ఇతర జిల్లా దరఖాస్తులు పరిశీలింపబడతాయని మంత్రి శ్రీ రామస్వామి హామీ ఇచ్చారు.

ఇప్పటికే కాఫీతోటలు పెంచుతామంటూ వందలాది దరఖాస్తులువచ్చాయని, మద్రాసు, మైసూర్ కేరళల నుంచి కూడా కొందరి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.

సమితి, పరిషత్‌ల ఎన్నికలు

రాష్ట్రంలో వున్న సుమారు 15 వేల పంచాయతీలకు ఎన్నికలు పదిరోజులలో పూర్తి అవుతాయని, అనంతరం సమితి పరిషత్ ఎన్నికలు కొనసాగుతాయని మంత్రి చెప్పారు.

అయితే పంచాయతి సమితులకు పరిషత్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు వుండాలా లేక ఎన్నటివలెనే కొనసాగాలా అన్న అంశం ఇంకా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ రామస్వామి తెలియజేశారు.

రాష్ట్రంలోని పంచాయతీ సమితుల సంఖ్యలో ఏమీ మార్పు వుండదని. 321 సమితులే వుంటాయని ఆయన అన్నారు.

పంచాయతీ సమితి పరిషత్తుల ఎన్నికలు ప్రస్తుత శాసనాన్ని సవరించిన అనంతరమే జరుగుతాయని, ప్రస్తుతం వర్షాలు ఈ నెలాఖరువరకు కురిస్తే రాష్ట్రంలో దుర్భిక్ష పరిస్థితి కొంతవరకు సడలుతుందని అప్పుడే పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని. ఇంకా దుర్భిక్షపరిస్థితులు కొనసాగినట్టయితే

జాతీయ సమైక్యం ఆవశ్యకత

కడప సభలో శ్రీ కొండా లక్ష్మణ బాపూజీ వివరణ

కడప, అక్టోబరు 11— దేశ స్వాతంత్ర్య పరిరక్షణకు జాతీయ సమైక్యం అవసరమని జనసంబంధ శాఖ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ చెప్పారు.

స్థానిక గ్రంథాలయంలో జనసంబంధ శాఖ ఆధ్వర్యాన జాతీయ సమైక్యం, సంఘీభావం ప్రచారోద్యమం సందర్భంగా జరిపిన సభకు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షత వహించారు.

శ్రీ జి. సి. కొండయ్య ప్రారంభోపన్యాసం చేస్తూ దేశ స్వాతంత్ర్య పోరాటంలో అసువులర్పించిన అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

జిల్లా జనసంబంధ సహాయాధికారి శ్రీ చంద్రశేఖర్ సభికులకు స్వాగతం చెప్పారు.

యర్రగొండపాలెం సమితిలో కుటుంబ నియంత్రణ

మార్కాపురం, అక్టోబరు 11— యర్రగొండ సమితిలో ఇటీవల సమితి అధ్యక్షులు శ్రీ వేగినాటి కోటయ్య అధ్యర్యాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాధికారి శ్రీ ఎ. శంకరరెడ్డి నిబ్బందితో యర్రగొండపాలెం, త్రిపురాంతకం, బోయలవల్లి, దూపాడు, మర్రిచేమలు, కొలుకుల, పుల్లలచెర్వు గ్రామాలలో కేంద్రాలను నెలకొల్పి 107 మందికి కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు చేశారు.

ఎన్నికలు నాలుగైదు నెలలవరకు వాయిదా వేస్తామని శ్రీ రామస్వామి అన్నారు.

ప్రజలలో ఉత్సాహం అన్నది ప్రారంభంలో నిధుల కేటాయింపుపై ఆధారపడి వుండవని. సంవత్సరానికి సమగ్రాభివృద్ధి పథకాలక్రింద 7 కోట్ల 50 లక్షలు కేటాయించబడుతున్నదని, ప్రస్తుతం దానికి కోటిన్నర కన్న తగ్గించడం జరిగిందని మంత్రి వివరించారు.

ఆకాశవాణి

ఆదివారం అక్టోబర్ 13

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6.00 వందేమాతరం, సుప్రభాతం 6.10 భక్తిరంజని, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొలంపనులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.30 బొమ్మరిల్లు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 యువవాణి 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.50 తెలుగులో వార్తలు, 3.00 నాటికలు సా॥ 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 కృష్ణాపుష్కరం 6.45 సమస్యాపూరణం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 పంటసీమలు, 8.00 చిత్రతరంగిణి 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రికా, 10.30 ఆంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

ఉ॥ 6.30 వందేమాతరం, 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 7.45 స్తుతిమాల, 7.55 సూక్తిముక్తావళి, 8.00 ఆంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 ఆంగ్లంలో వార్తలు, 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు, 2.00 చిత్రసీమ, 2.15 బాలవినోదం, 3.00 రెండు నాటికలు. సా॥ 5.55 స్థానికప్రకటనలు. 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగుబాట, 7.30 చిత్రసీమ 8.15 ఈ మాసపుపాట, 8.30 పాటలు. 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రికా, 11.30 ఆంగ్లంలో వార్తలు, 11.40 జన గణ మన ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోహెర్జ్)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.30 మద్రాసు ఎ వరె, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 మద్రాస్ ఎ వరె, 8.45 అటవిడుపు. 9.30 కళారంగం, మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు. 2.00 వివిధ. సా॥ 6.00 ఆంగ్లంలో వార్తలు, 6.05 మద్రాసు ఎ వరె, 7.00 తెలుగులో వార్తలు. 7.30 గీతమాలిక, 8.00 మద్రాసువరె 8.45 ఇతర ప్రాంత సంగీతం, 9.00 ఆంగ్లములో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రికా. 10.30 జనగణమన ప్రసార సమాప్తి.

బాలలకు ఉచిత చికిత్సాలయం

నరసరావుపేట రోటరీక్లబ్బుచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నరసరావుపేట, అక్టోబరు 11—

బాల బాలికల కోసం ప్రత్యేకంగా స్థానిక రోటరీక్లబ్బువారు స్థాపించిన ఉచిత చికిత్సాలయానికి మొన్న గుంటూరు డి ఎం ఓ డాక్టరు ఎస్. దేశయ్య ప్రారంభోత్సవం చేశారు.

పిల్లలకు, సంభవించే పోలియో, డిపేరియా ధనుర్వాతం, కొరింత దగ్గు రాకుండా ఏడు సంవత్సరాలలోపు వయస్సుగల పిల్లలందరికి వాక్సినులు ఉచితంగా ప్రతిరోజు ఇవ్వడానికి దీనిని స్థానిక మునిసిపల్ ఆఫీసునద్ద నెలకొల్పారు.

జనసమందరి సభ్యులు శ్రీ కాటుబెంగళరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

మునిసిపల్ సెక్రటరీ, స్పెషల్ ఆఫీసరు శ్రీ ఇ. రామచంద్రన్ స్వాగతం పలుకుతూ రోటరీ క్లబ్బువారు ఏర్పాటుచేసిన ఈ ఉచిత చికిత్సాలయం దనవ్యయము, శ్రమలేకూడిన దయినప్పటికి, భగవాదులయిన బాల బాలికల ఆరోగ్య పరిరక్షణను ఎంతగానో తోడ్పడుతుందన్నారు.

డి. ఎం. ఓ. డాక్టరు ఎస్. దేశయ్య ప్రసంగిస్తూ పరిమిత సంతానం కావలసిన ఈ రోజులలో పిల్లల పోషణ ఆరోగ్య పరిరక్షణ అవసరమని జిల్లా హాస్పిటల్ జిల్లా ప్రజల అవరాలకు సరిపోదనిని తెనాలి, ఒంగోలు, నరసరావుపేట ఎట్టడాలలో పెద్ద వైద్యశాలలనువిర్మించి ప్రభుత్వం ప్రజలకు వైద్య సౌకర్యం కలిగించవలసిన కోరారు.

నరసరావుపేట రోటరీక్లబ్బువారి ఈ ఆదర్శకృషి ఇతర సంస్థలకు మార్గదర్శికం కాగలదనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చుతూ "బ్లడ్ బ్యాంకి" స్థాపనకు కూడా కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

రోటరీక్లబ్బు అధ్యక్షులు డాక్టరు ఆర్. ఎస్. శేషవరాచ్. ఆర్. డి. ఓ. శ్రీ టి. [illegible] అధ్యక్షత వహించారు.

మార్కాపురం తాలూకాకు నాగార్జునసాగర్ నీరు

మార్కాపురం, అక్టోబరు 11— మార్కాపురం తాలూకా యర్రగొండపాలెం పంచాయితీ సమితి త్రిపురాంతకం పిర్కా 15 వ డివిజన్ నాగార్జునసాగర్ కుడికాల్వ పనికి ఏడు లక్షల రూపాయలను మంజూరు చేశారు.

పనికి ఇటీవల యర్రగొండపాలెం సమితి అధ్యక్షులు శ్రీ వేగినాటి కోటయ్య ప్రారంభోత్సవం చేశారు.

కొత్తగూడెం, అక్టోబరు 11— కొత్తగూడెం సమితి ఆధ్వర్యాన జూలూరుపాడులో ఇటీవల హరిజన దినోత్సవం జరిగినది. బహిరంగసభకు బి. డి. ఓ. శ్రీ ఎస్. [illegible] అధ్యక్షత వహించారు.

భీమవరం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరించిన పనులను ఈ క్రింద సంతకముచేసిన వారిచే గాని, లేక వారి అధికారము పొందినవారికి గాని తేది 28_10_1968 వ తేదీ బుధవారం సాయంకాలము గం. 4 ల వరకు సీలువేసిన టెండర్లు తీసుకొనబడును. మరియు అదే రోజు గం. 4_30 లకు హాజరుగానున్న టెండరుదారు సమక్షమున సదరు టెండర్లు తెరువబడును. టెండరు డాక్యుమెంట్లు, షెడ్యూలులు వగైరా ఆఫీసు పనివేళలలో రు. 2 లు మున్సిపల్ ట్రెజరీలో తేది 10_10_1968 వ తేదీ వరకు చెల్లించి మున్సిపల్ ఇంజనీరువారి ఆఫీసు నుండి పొందవచ్చును.

వ. నెం.	పని పేరు	ఎస్టిమేటు	ధరావత్తు
		రు.	రు.
1.	మున్సిపల్ ఆఫీసుకు కుర్చీలు మరియు డ్రాయర్లు సప్లయిచేయుట	2 800	140
2.	క్రొత్తగా నిర్మించిన కొన్సిలు హాలు ప్రక్క గదులకు పర్నీచరు సప్లయిచేయుట	4.000	200
3.	క్రొత్తగా నిర్మించిన రికార్డు రూముకు విద్యుద్దీకరణ చేయుట	2.300	115

పి. బి శ్రీరాములు,
మున్సిపల్ సెక్రటరీ.

5_10_1968.

సన్‌లైట్ వల్ల ప్రతిమాటూ
మీ బట్టలు
అతికాంతిగా ఉతుకబడును



సన్‌లైట్ సబ్బును వాడండి, మరి మీరు చూసేదేమనగా...అది సరియైన కాంతిగా ఉతుకుతుంది. సన్‌లైట్ సబ్బువల్ల విజంగా, ఉతుకుతుకునకూ మీ బట్టలు అతి కాంతిగా వుంటాయి! సన్‌లైట్ సబ్బును కొద్దిగా దుద్దితే చాలు మురికలకొలదీ సురగ వస్తుంది, ఆసురగమే మీ బట్టలను ఎంతోశుభ్రంగాను...ఎంతో కాంతిగాను వుంచుతుంది. మీ బట్టలు అన్నిటినీ సన్‌లైట్ సబ్బుతో ఉతకండి.

మీరు రోజూ ఉపయోగించే బట్టలను
సన్‌లైట్‌తో ఉతకండి

లింటాస్ - S. 62-140 TL (R) హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

అఖిల భారత పాల పోటీలు

పోటీ స్థలం : 1. మండపేట — తూర్పు గోదావరి జిల్లా
1968 అక్టోబరు 17, 18, 19 తేదీలలో
2. గుడ్లవల్లేరు — కృష్ణా జిల్లా
1968 నవంబరు 15, 16, 17 తేదీలలో
3. గుంటూరు — గుంటూరు జిల్లా

ఎక్కువ పాలు ఇచ్చే పశువులకు విలువైన బహుమతులు

1.	మొదటి బహుమతి	—	రు. 2,000 లు
2.	రెండవ బహుమతి	—	రు 1,000 లు
3.	మూడవ బహుమతి	—	రు. 500 లు

పోటీలో పాల్గొనే పశువుల సంఖ్య 50 కంటె ఎక్కువగా ఉన్నట్లయితే అదనంగా రు. 250 లు ఏర్పాటుచేసే ఒక కన్సోలేషన్ బహుమతి ఇవ్వబడును.

పాల పోటీలో చేర్చబడే పశువుల పాల దిగుబడి

అర్హతల కనీసం : 1. ఒంగోలు జాతి ఆవులలో — 9 కిలోగ్రాములు
2. గేదెలలో — 16 కిలోగ్రాములు
3. సంకరజాతి ఆవులలో — 23 కిలోగ్రాములు వుండాలి.

1. ప్రభుత్వ పశువుల ఆస్పత్రి "మండపేట" తూర్పు గోదావరి జిల్లా.
2. ప్రాంతీయ సాంద్ర పశుసంవర్ధక అభివృద్ధి కేంద్రము, గుడ్లవల్లేరు, కృష్ణా జిల్లా.

పత్రికలు, ప్రేక్షకులు, విమర్శకులచే అత్యుత్తమ చిత్రమని ప్రశంసించబడి, ఒక్క బొంబాయిలో మొదటి రెండు వారములలో రు. 7.57.278/-లు వసూలుచేసి నూతన రికార్డు నెలకొల్పిన చిత్రం...



పుష్కరంతోపాటు నేడే సా॥ 7 గం. ఆటతో

గొప్ప ప్రారంభం!

పిన్నలకు, పెద్దలకు కనువిందు!

మీరు ఈ ప్రదర్శన చూడకపోతే, జీవితంలో ఏదో కొరతగానే భావిస్తారు!

భారత్ సర్కస్

(ఆసియాలోకెల్ల గొప్ప ప్రదర్శన)

విజయవాడ, లబ్బీపేట పశువుల ఆస్పత్రి దగ్గర

12-10-68 2 ఆటలు. సా॥ 7గం॥, రా॥ 10 గం॥
పుష్కరం యాత్రికుల సౌకర్యార్థం 13 నుంచి 23 వరకు
రోజూ 3 ఆటలు మ॥ 3; సా॥ 6-30, రా॥ 9-30

ప్రవేశ రుసుం : స్పెషల్ క్లాసు రు. 4/- 1వ తరగతి రు 3/-, 2వ తరగతి రు. 2/-. గ్యాలరీ/నేల రు 1/-

3 నుంచి 8 సం॥లోపు పిల్లలకు : స్పెషల్ క్లాసు రు. 2-50, 1వ తరగతి రు 1-50, 2వ తరగతి రు. 1-25, గ్యాలరీ/నేల రు. 0-70.

SUVARNA

ఆంధ్రజ్యోతి నచిత్ర వారపత్రిక చదవండి.



విజయవాడ	—	శ్రీ నటపతి	చీరాల	—	మోహన	తెనాలి	—	వీనస	భీమవరం	—	శ్రీవిజాన	విశాఖపట్టణం	—	అమీర్	కర్నూల్	—	అలంకార్	15-10-	నుండి
నిల్లూరు	—	విజయ మహాల్	నర్సరావుపేట	—	కళ్యాణరాయణ	మచిలీపట్టణం	—	నవతరా	అమలాపురం	—	రాజా మహాల్	విజయనగరం	—	అలంకార్	కడప	—	రహత్	తిరుపతి	— శ్రీ మహావీర్
ఒంగోలు	—	శ్యామప్రసాద్	గుంటూరు	—	రాకృష్ణ	తాడేపల్లిగూడెం	—	ప్రభాత్	కాకినాడ	—	క్రౌన్	శ్రీకాకుళం	—	సీతారామ	బ్రోడ్డుపూరు	—	వెంకటేశ్వర	అతిత్వరలో : రాజమండ్రి	— అప్సర

Printed and Published by K. L. N. Prasad at Andhra Printesr Ltd., Vijayawada-2. Editor : Narla Venkateswara Rao.